RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 143 పేజీలు: 08 శనివారం08నవంబర్2025

## 24 నెలల లో చేసిన
# అభివృద్ధి ఏమి లేదు..
## సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్..



ప్రజా గొంతుక డెస్క్ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 24 నెలల కాలంలో చేసింది ఏమీ చెప్పుకోవడానికి లేకపోవడంతోనే పాత కాలం కథలు చెబుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే తన 24 నెలల పాలన కాలంలో చేసిన అభివృద్ధిని చూపించి సంక్షేమ పథకాల అమలు చూపించి ఓట్లు అడగాలని కేటీఆర్ సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు సంవత్సరాల కాలంలో అన్ని రంగాల్లో ప్రజలకు కష్టాలు తప్పడం లేదు అనిసబ్బండ వర్గాలను ఆరు గ్యారెంటీల పేరుతో మోసం చేశారన్నారు. రెండు సంవత్సరాల పరిపాలనలో మోసం చేసిన విద్యార్థులు యువకులు రైతన్నలు పారిశ్రామికవేత్తలకు చేసిన మోసాన్ని చూసినందుకు రేవంత్ రెడ్డికి కాంగ్రెస్‌కు ఓటు వేయాలా అని కేటీఆర్ ప్రశ్నించారు.


# ట్రిపుల్ ఆర్ తెచ్చింది నేనే..

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రానికి, హైదరాబాద్ అభివృద్ధికి తలమానికమైన ట్రిపుల్ ఆర్‌ను తానే ప్రధానమంత్రి నరేంద్రమోడీతో మాట్లాడి మంజూరు చేయించానని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.కాంగ్రెస్‌కి ఓటు వేస్తే మజ్లిస్‌కి ఓటు వేసినట్లేనని అన్నారు. ఆ పార్టీ పూర్తిగా మజ్లిస్ చేతుల్లో బందీ అయిపోయిందని అన్నారు.



# చర్చలు సఫలం..
## తెరుచుకోనున్న ప్రైవేట్ విద్యాసంస్థలు


ప్రజా గొంతుక డెస్క్ ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చర్చలు సఫలమయ్యాయి. ప్రైవేటు యాజమాన్యాల డిమాండ్లను పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.దశలవారీగా బిల్లులను చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ స్పందనకు ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు సానుకూలంగా స్పందించాయి.



# రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం..


ప్రజా గొంతుక డెస్క్ సీఎం చంద్రబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందన్నారు.


## వీధి కుక్కలపై సుప్రీంకోర్టు
# సంచలన ఆదేశాలు



ప్రజా గొంతుక డెస్క్ వీధికుక్కల దాడులు పెరగిపోవడంతో సుప్రీం కోర్టు శుక్రవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. పాఠశాలలు, ఆసుపత్రులు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, పబ్లిక్ స్పోర్ట్స్ కాంప్లెక్సులు వంటి ప్రాంతాల నుంచి వీధి కుక్కలను తక్షణమే తొలగించి, స్టెరిలైజేషన్ చేసిన తర్వాత ఆశ్రయాలకు మార్చాలని ఆదేశించింది.స్థలాల్లో కుక్కలను మళ్లీ విడుదల చేయకూడదని స్పష్టం చేసింది.

## సన్న బియ్యంతో
# సీఎం చిత్రపటం





# షుగర్ వ్యాధి ఉంటే వీసా రానట్టే...

ప్రజా గొంతుక డెస్క్ అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం, మధుమేహం, బీపీ, ఊబకాయం, గుండెజబ్బుల వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారికి వీసా తిరస్కరించేలా ట్రంప్ సర్కారు మార్గదర్శకాలు రూపొందించింది.

# కేటీఆర్, కిషన్ రెడ్డి బ్యాడ్ బ్రదర్స్..

ప్రజా గొంతుక డెస్క్ ఫ్యూచర్ సిటీని, మెట్రో విస్తరణను, ఎలివేటెడ్ కారిడార్‌ను కుట్రపూరితంగా బ్యాడ్ బ్రదర్స్ అయిన కేటీఆర్, కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. వీరిద్దరిని హైదరాబాద్ ప్రజలు బ్యాడ్ బ్రదర్స్‌లాగే పరిగణిస్తున్నారని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చామని వెల్లడించారు. రాష్ట్రాన్ని కొల్లగొట్టి కేసీఆర్ కుటుంబం వేల కోట్లు సంపాదించింది.. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు అక్రమ సంపాదనతో ఫామ్‌హౌజ్‌లు నిర్మించుకున్నారని ఆరోపించారుజూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను గెలిపించాలని బలంగా కోరుతున్నాని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేటీఆర్ అనే ఒక విషపురుగుకు కిషన్ రెడ్డి ఎందుకు లొంగిపోయాడో తెలియడం లేదని కీలక వ్యాఖ్యలు చేశారు.





RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం08నవంబర్2025

# కబడ్డీ క్రీడాకారుడికి ఎన్ సీ ఎం ఫౌండేషన్ చేయూత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా: నవంబర్:07హాలియా మున్సిపాలిటీ అనుములకు చెందిన కబడ్డీ క్రీడాకారుడు గడ్డం లోకేష్ ను కలిసి అభినందనలు తెలిపి, అతని అవసరాల నిమిత్తం కొంత ఆర్థిక సహాయం అందించినఎన్ సీ ఎం ఫౌండేషన్ చైర్మన్ నల్గొండ ఆంజనేయులు పేద క్రీడాకారులకు ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో ఎన్ సీ ఎం ఫౌండేషన్ సభ్యులు కోట్ల మధు, గుండ్ల సాయి కుమార్, రాజేష్, కార్తీక్ లు పాల్గొన్నారు.







# బ్రెయిన్‌స్ట్రోక్‌తోరాష్ట్రమహిళాకాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు దుబ్బ రూప మృతి

నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:07 బ్రెయిన్ స్ట్రోక్ తోరాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు దుబ్బ రూప మృతి అనారోగ్య కారణంతో మృతి చెందారు. దుబ్బ రూప నల్లగొండ మాజీ కౌన్సిలర్ దుబ్బ అశోక్ సతీమణి.దుబ్బ రూప, బ్రెయిన్ స్ట్రోక్ తో వల్ల శుక్రవారం ఉదయం హైదరాబాద్ లోని ఓ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు.ఆమె మృతి పట్ల పలువురు నాయకులు ద్విగ్భ్రాంతి తెలియజేశారు






# మందడపు అప్పయ్య మృతికి సిపిఎం సంతాపం

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండల పరిధిలోగల మల్లారం గ్రామంలో మందడపు అప్పయ్య వయసు 85 సంవత్సరాలు సిపిఎం పార్టీ సానుభూతిపరులు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు. తెల్లవారుజామున చనిపోయారు. విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ బృందం సందర్శించి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు మాజీ సర్పంచ్ ఉపేంద్ర పట్టణ కార్యదర్శి పడకంటి మురళి సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి షేక్ వద్దండి సాహెబ్ పార్టీ మండల కమిటీ సభ్యులు గౌరరాజు ధనలక్ష్మి మహిళ శాఖ కార్యదర్శి గుండ్లపల్లి రమణ సిపిఎం పార్టీ మండల కమిటీ మరియు మల్లారం గ్రామ కమిటీ తరఫున సంతాపాన్ని తెలియజేయడం జరిగింది.

# ఘనంగా వందేమాతర గీతాలాపన

ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం యం పి యు పి ఎస్ వంగవీడు పాఠశాల నందు వందేమాతర సామూహిక గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మర్రి కృష్ణయ్య ఉపాధ్యాయులు రుద్రపోగు శ్రీనివాస్ చల్లా స్నేహిత ఈగలపాటి జగన్నాథరావు స్థానిక పంచాయతీ కార్యదర్శి జంపాల రమేష్ పాఠశాల సిబ్బంది పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# వందేమాతర గీతాన్ని ఆలపించిన షైన్ హై స్కూల్ విద్యార్థులు.

ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బోనకల్ షైన్ హై స్కూల్ మానేజ్మెంట్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు 150 వసంతాలు పూర్తి చేసుకున్న గొప్ప విశిష్టత కలిగిన వందేమాతర గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ వందేమాతర గీతం యొక్క గొప్పతనాన్ని, విశిష్టతను వివరించారు.ఈ కార్యక్రమాన్ని చేపట్టిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వారు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ అన్సార్ పాషా డైరెక్టర్ లాల్ మహమ్మద్ ప్రిన్సిపాల్ శ్వేత అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.





# మధిర ఫారెస్ట్ ఆఫీసులో ఘనంగా వందేమాతర గీతాలాపన

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర అటవీ శాఖ ఆధ్వర్యంలో వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వందేమాతరం గీతం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసు మధిర నందు గీతాలపన చేయనైనది. ఈ సందర్భంగా డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎన్ వెంకట్ లక్ష్మి మాట్లాడుతూ వందేమాతరం గీతం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సురేష్ పకిరయ్య యఫ్ బి ఓ లు విజయ్ కుమార్, రాజేందర్ రమేష్ ,లింగేశ్వర్ సత్య కృష్ణ లలిత, సూరిబాబు జూనియర్ అసిస్టెంట్ షఫీవుద్దీన్, డి ఇ ఓ రాజు తదితరులు పాల్గొన్నారు.



# మహోజ్వాల మంత్రం వందేమాతరం గేయం.నూప రమేష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మన భారత దేశ జాతీయ గీతం 1875 నవంబర్ 7 న బకి%శీ% చంద్ర చటర్జి రాశారు. నేటికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా దేశవ్యాప్తంగా గీత ఆలాపన చేయాలని మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా చర్ల మండల భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయం లో స్థానిక శ్రీ వాణి విద్యానికేతన్ స్కూల్ నందు వందేమాతర గేయాన్ని ఆలపించడం జరిగినది.స్వతంత్ర ఉద్యమ సమయంలో భారతీయులను ఏకతాటిపైకి తేవటమే కాకుండా ఇప్పటికీ అదే స్ఫూర్తిని రగిలిస్తున్నది వందేమాతర గీతం.కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు స్వతంత్ర ఉద్యమానికి ప్రేరణ గా నిలిచినది వందేమాతర గీతం.ఈ కార్యక్రమంలో జిల్లాకౌన్సిల్ నెంబర్ బాబా ఫహీం.జిల్లా కార్యవర్గ సభ్యులు గునూరి రమణ.మండల కార్యదర్శి శ్రీనివాస చారి.మండల కార్యవర్గ సభ్యులు బందా మధు.చింతూరి.విశ్వనాధ్.సంద్రుగొండ వెంకటేశ్వర్లు మచ్చా వెంకటేశ్వర్లు. చింతూరి. మోహనరావు.తదితరులు పాల్గొన్నారు.







# వధూవరులను ఆశీర్వదించిన రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) పెద్ద అంబర్పేటలోని నిది కన్వెన్షన్ హాల్లో జరిగిన బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి గారి సోదరుడి కుమారుడి వివాహమహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజుగౌడ్



# జూబ్లీహిల్స్ లో ఎగిరేది కాంగ్రెస్ జెండా సిహెచ్ యాదయ్య

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 07:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు.. మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా.. 282 బూత్ లో పలు కాలనీలోని ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి యువ నాయకుడు నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా.. మహేశ్వరం నియోజకవర్గం నాయకులు పాల్గొని ప్రభుత్వ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ నాయకులు బిసి సెల్ మహేశ్వరం మండల్ అధ్యక్షులు బొల్లు కుమార్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు మహేశ్వరం నియోజకవర్గం నడుకుడా శివ, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఎర్ర నవీన్ కుమార్, మాణిక్యము కూడా మాజీ ఎంపీటీసీ వడ్డేమోని దాసు, మండల్ యూత్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బాలకృష్ణ, తోపాటు కార్యకర్తలు కాంగ్రెస్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది



# జూబ్లీహిల్స్ ని అభివృద్ధి చేసే అవకాశాన్ని కల్పించండి నడికుడ శివ

జూబ్లీహిల్స్ ప్రచారంలో ఐఎన్ టియుసి అధ్యక్షులు నడికుడ శివ నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా ప్రచారంలో..మహేశ్వరం నియోజకవర్గం నాయకులు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 07:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్.. కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు.. జూబ్లీహిల్స్ లో ప్రచారంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం నాయకులు ఐఎన్ టియుసి అధ్యక్షులు నడికుడి శివ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అంటూ ప్రభుత్వం ఏర్పడ్డ నుండి అమలు చేసిన పథకాలు.. మహిళలకి ఉచితంగా ఫ్రీ బస్, 500 కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నిరుపేదలకు సన్న బియ్యం, లాంటి ఎన్నో పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరచడం జరుగుతుందని జూబ్లీహిల్స్ లో ఇంకా అభివృద్ధి జరగాలంటే.. నవీన్ యాదవ్ కి మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపించాలని నడికుడా శివ ఓటర్లను విజ్ఞప్తి చేయడం జరిగింది




# రాష్ట్రం లో మాదకద్రవ్యాల విక్రయాన్ని అరికట్టాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ కుత్బుల్లాపూర్ నవంబర్ 07 ( ప్రజా గొంతుక )జగద్గిరిగుట్ట లో మాదకద్రవ్యాల విక్రయాన్ని అడ్డుకొని గంజాయిలేని జగద్గిరిగుట్టను నిర్మించాలని కోరుతూ నేడు జగద్గిరిగుట్ట సిపిఐ కార్యాలయం వద్ద కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మండల కార్యదర్శి కె స్వామిలు, సీనియర్ నాయకులు ఏసురత్నం పాల్గొని నేడు సమాజంలో ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవడమే కాకుండా సమాజంలో అలజడి సృష్టిస్తూ సమాజంలో ప్రశాంతికి అభద్రతకు కారణం అవుతున్న నేపథ్యంలో జగద్గిరిగుట్ట ప్రాంతంలో మాదకద్రవ్యాలను అమ్మడాన్ని అడ్డుకోవడానికి జగద్గిరిగుట్టలోని అన్ని బస్తీల బస్తి పెద్దలు బస్తీ కమిటీ సభ్యులు ప్రజలు కలిసి రావాలని కోరుతూ ఈనెల 11 నాడు జగద్గిరిగుట్టలో పార్టీలకతీతంగా అందర్నీ కలుపుకొని పోయి ఒక సమావేశాన్ని నిర్వహిస్తున్నామని కావున ప్రతి సమావేశానికి అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈనెల 11న జరగబోయే సమావేశానికి అందర్నీ ఆహ్వానించడానికి రేపటి నుంచి కార్యక్రమాలను మొదలుపెడతామని దీంతోనైనా జగద్గిరిగుట్టలో మాదకద్రవ్యాలను అరికట్టవచ్చని ప్రజల భవిష్యత్తును కాపాడుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్, బాబు ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, సిపిఐ కోశాధికారి సదానందం, దుర్గయ్య, కే వెంకటేష్, సహదేవ్ రెడ్డి, యువజన నాయకులు కీర్తి, జంబు, చంద్రకాంత్, నారాయణ మేస్త్రి, ఇమామ్, మైనారిటీ నాయకులు హమీద్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడిని ఎందుకు సుమోటోగా స్వీకరించడం లేదు.?



ధర్మం ముసుగులో దాడులు చేస్తే చట్టపరమైన చర్యలు ఉండవా.? ఈ నెల 17న ఢిల్లీలో లక్షలాదిమంది దళితుల ఆత్మగౌరవ ర్యాలీ %-% ఎం.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సందే కార్తీక్ మాదిగ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయ్‌పై జరిగిన దాడికి నెలరోజులు గడిచినా ఇప్పటివరకు చట్టపరమైన చర్యలు చేపట్టకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నదని ఎం.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సందే కార్తీక్ మాదిగ తీవ్రంగా విమర్శించారు.శుక్రవారం అచ్చంపేట పట్టణ ప్రెస్ క్లబ్‌లో ఎం.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, అక్టోబర్ 6న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి దళితుడైనందునే ఆయనపై కాలి బూటుతో దాడి జరిగిందని ఆరోపించారు. "దేశ చరిత్రలో ఇంతవరకు 51 మంది జడ్జీలు ఉన్నా ఇలాంటి ఘటన జరగలేదు. కానీ గవాయ్ దళితుడని కారణంగా ఆయనపై దాడి చేయడం న్యాయ వ్యవస్థ పట్ల అవమానం" అని ఆయన అన్నారు.చీఫ్ జస్టిస్‌పై దాడి జరిగినా న్యాయవ్యవస్థ, ఢిల్లీ పోలీసులు, జాతీయ మానవ హక్కుల కమిషన్ ఎటువంటి సుమోటో చర్యలు తీసుకోకపోవడం దళితుల పట్ల వ్యవస్థ నిర్లక్ష్యాన్ని సూచిస్తున్నదని ఆయన విమర్శించారు. "పత్రికల్లో వచ్చిన చిన్న చిన్న ఘటనలపైనా సుమోటో కేసులు తీసుకునే న్యాయవ్యవస్థ, ఈ దాడిపై మౌనంగా ఉండటం విడ్డూరంగా ఉంది" అని అన్నారు. ధర్మం ముసుగులో దాడులు జరిగితే చట్టపరమైన చర్యలు ఉండవా? అరెస్టులు చేయరా? శిక్షలు వేయరా? అని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగానికి లోబడి ఉండాల్సిన వారు ధర్మాల పేరుతో రాజ్యాంగాన్ని ధిక్కరించడం దేశద్రోహమని సందే కార్తీక్ మాదిగ స్పష్టం చేశారు."రాజ్యాంగాన్ని గౌరవించే వారే నిజమైన దేశభక్తులు. దళితులను అవమానించే, చట్టాన్ని అవహేళన చేసే వారు దేశద్రోహులు" అని ఆయన హెచ్చరించారు.దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న వివక్షతను, అణచివేతను ఎదుర్కోవడానికి దళిత సమాజం సిద్ధమవుతోందని తెలిపారు. "గవాయ్‌పై దాడి కేసులో కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వం నిశ్శబ్దంగా ఉండటం దురదృష్టకరం. ఖండనలతో ఆగిపోకుండా చర్యలు తీసుకోవాలి" అన్నారు.దీని నిరసనగా ఈ నెల 17న ఢిల్లీలో "దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన ర్యాలీ"ని భారీ స్థాయిలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. "రాజ్యాంగ రక్షణ కోసం, న్యాయవ్యవస్థ గౌరవం కోసం, దళితుల ఆత్మగౌరవం కోసం దేశవ్యాప్తంగా ప్రజాస్వామిక వాదులు, అణగారిన వర్గాల ప్రజలు ఢిల్లీకి తరలిరావాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.ఎఫ్ జిల్లా ఇంచార్జ్ బుక్కపురం మహేష్, జిల్లా అధ్యక్షులు కొయ్యల భారత్ మాదిగ, వినోద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# విలేకరుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలని డిఈఓను కోరిన అన్వేషణ ప్రతినిధి ఈ.పద్మారావు కాపు

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 07:)మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా:అన్వేషణ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఈ.పద్మారావు కాపు మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా విద్యా అధికారి ఐ.విజయకుమారి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన పత్రికా విలేకరుల పిల్లలకు స్కూల్ ఫీజులో రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.విలేకరులు సమాజానికి అద్దం పట్టే వృత్తిలో నిరంతరం కష్టపడి పని చేస్తారని,చాలామంది ఆర్థిక ఇబ్బందులతో పిల్లల విద్య ఖర్చులు భరించడంలో ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.ప్రభుత్వం,విద్యాశాఖ తరఫున జర్నలిస్టుల కుటుంబాలకు ప్రోత్సాహక చర్యలు చేపట్టాలని కోరారు.డిఈఓ ఐ. విజయకుమారి ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందిస్తూ,పైస్థాయి అధికారుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తామన్నారు.ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ:-విద్య అనేది ప్రతి కుటుంబానికి ప్రాథమిక హక్కు.జర్నలిస్టులు ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చే బాధ్యతను నిర్వర్తిస్తారు.అలాంటి విలేకరుల పిల్లల విద్యకు చిన్న సహాయం అయినా పెద్ద ప్రోత్సాహమే అన్నారు.

# విద్యార్థి ఆత్మ హత్యకు కారణమైన

(వి. సి.)రిజిస్టార్ లను వెంటనే విధులనుండి తొలగించాలి




ప్రజా గొంతుక న్యూస్/బాచుపల్లి/తెలంగాణ క్రైమ్ బ్యూరో రిపోర్టర్ పెల్లి మెల్లి సురేష్. తెలంగాణ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేశబోయిన మురళీ కృష్ణ మరియు నరేందర్ డిమాండ్ చనిపోయిన విద్యార్థి కుటుంబానికి రెండు కోట్ల రూపాయలు ఎక్స్ క్రేసియా ప్రకటించాలి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి వి సి రిజిస్టార్ లు బాచుపల్లి విశ్వవిద్యాలయంలో వారంలో కేవలం రెండు రోజులు మాత్రమే విధులకు హాజరవుతున్నారు నాంపల్లి తెలుగు విశ్వవిద్యాలయం నుండి మాత్రమే అన్ని వ్యవహారాలు నడిపిస్తున్నారు బాచుపల్లి విశ్వవిద్యాలయం కి గాలికి వదిలేశారు గతంలో విశ్వవిద్యాలయంలో విద్యార్థుల కొరకు హాస్పిటల్ ఉండేది ఈ అధికారులు వచ్చి హాస్పిటాలు తీసేశారు విద్యార్థిని విద్యార్థులకు నాణ్యతలేని భోజనాన్ని ఇస్తూ హక్కులు అడిగిన వారిపై అనేక రకాలుగా వేధిస్తున్నారు విద్యార్థిని విద్యార్థులు తమ హక్కులను అడిగితే వారిని టార్గెట్ చేసి వారు ఆత్మహత్యలకు పాల్పడే విధంగా హింసిస్తూ వేధిస్తున్నారు ఇలాంటి మీరు చేసిన అవినీతి అక్రమాలపై జాతీయ ఎస్టీ కమిషన్ మందలించిన కూడా వీరి అక్రమాలు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయిఇలాంటి అధికారుల అక్రమాలపై సిబిఐ విచారణ జరిపించాలి సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు విద్యాలయ రిజిస్టార్ వేధింపుల కారణంగా సూరవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో చదువుతున్న పరశురాములు అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నారు ఆ శవాన్ని కూడా తల్లిదండ్రులకు ఎలాంటి సమాచారం లేకుండా దొంగతనంగా గాంధీ ఆసుపత్రికి తరలించారు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారనిఅక్కడ పరిశోదనా చేస్తున్న పీహెచ్డీ విద్యార్థులు మరియు గెస్టుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తులు వారికి జరిగిన అన్యాయం పై జాతీయ గిరిజన కమిషన్ ను సంప్రదించగ కమిషన్ వీరి అవినీతి అక్రమాలపై విచారణ జరిపి మందలించినదివీరి అక్రమాలలో ప్రధానమైనవిఇలాంటి అనేక అవినీతి అక్రమాలకు పాల్పడిన వి, సి, రిజిస్టార్ లపై తగు చర్యలు తీసుకొనివెంటనే విధులనుండి తొలగించాలని ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి పరుశురాం కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలు ఎక్స్రేషియా ప్రకటించాలని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని తెలంగాణ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేశబోయిన మురళీకృష్ణ మరియు పలు విద్యార్థి సంఘాల నాయకులు , యూనివర్సిటీ విద్యార్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు .



# ప్రిన్సిపాల్ పద్మను ఘనంగా సన్మానించిన యాదవ సంఘం నాయకులు

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ( చౌటుప్పల ) ప్రిన్సిపాల్ గా ఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఇడబోయిన పద్మ మేడం ని యాదవ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు చిలుకల శ్రీనివాస్ యాదవ్,యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్,యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి గంగనబోయిన వెంకటేష్ యాదవ్,మల్లికార్జున దేవస్థానం ఉపాధ్యక్షులు మెండే బుచ్చయ్య యాదవ్,యాదవ సంఘం ఉపాధ్యక్షులు గజ్జి పాండు యాదవ్, శ్రీమల్లికార్జున దేవస్థానం ప్రధాన కార్యదర్శి మార్గం నరసింహ యాదవ్,అవుసెట్టి నరసింహ యాదవ్ తదితరులు సన్మానించడం జరిగింది.

# టి యు సి ఐ రాజకీయ తరగతులను జయప్రదం చేయండి



సి వై పుల్లయ్య....ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఖమ్మం జిల్లా రాజకీయ తరగతులు నవంబర్ 9వ తేదీన నేలకొండపల్లి మండల కేంద్రంలో వందమందితో నిర్వహించడం జరుగుతుందని ఈ క్లాసులను ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సి వై పుల్లయ్య,సహాయ కార్యదర్శి ఆవుల అశోక్ వైరా ఏరియా కమిటీ అధ్యక్షులు బండారి వీరభద్రయ్య, కార్యదర్శి ఎలదండి బాబు ఒక ప్రకటనలో తెలిపారు. "ప్రస్తుత రాజకీయ పరిస్థితులు కార్మిక వర్గ కర్తవ్యాలు అంశాన్నిటి యు సి ఐ రాష్ట్ర అధ్యక్షులు కేసూర్యం, "భారత కార్మికోద్యమ చరిత్ర" అంశాన్ని రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎల్ పద్మ, "టియుసిఐ నిర్మాణం పని విధానం" అంశాన్ని జిల్లా కార్యదర్శి జి రామయ్య బోధిస్తారని వారు తెలిపారు. కార్మిక వ్యతిరేక యాజమాన్య అనుకూలమైన నాలుగు లేబర్ కోట్లను పార్లమెంట్లో ఆర్డినెన్స్ గా ఆమోదించడం వలన తెలంగాణ రాష్ట్రంలో కార్మికులకు 10 గంటల పని విధానం అమలు వలన కట్టు బానిసలుగా పనిచేయాల్సి వస్తుందని కనుక తక్షణమే పది గంటల పని విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేబర్ డిపార్ట్మెంట్ తీసుకొచ్చిన జీవో నెంబర్ 12న వెంటనే ఉపసంహరించుకోవాలని దీనివలన కార్మికులకు వచ్చే ఇన్సూరెన్స్ ను కోత విధించడం పూర్తిగా నిరాకరించడం జరుగుతుందని, దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఇట్లు బండారి వీరభద్రయ్య అధ్యక్షులు ఎలదండి బాబు కార్యదర్శి ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా వైరా ఏరియా కమిటీ.

# ఎబిజెఎఫ్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాదస్తు రాజేష్



ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ కార్యాలయంలో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ (ఎబిజెఎఫ్) రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహ్మద్ అబ్దుల్ ముస్సావీర్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గా మాదస్తు రాజేష్ ను నియమిస్తున్నట్లు జగిత్యాల జిల్లా అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఇంద్రాల హరీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎబిజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిబడిన మాదస్తు రాజేష్ మాట్లాడుతూ నా నియామకానికి కృషి చేసిన కేంద్ర, రాష్ట్ర కార్యవర్గాలకు ధన్యవాదాలు తెలుపుతూ, జగిత్యాల జిల్లాలో అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ యూనియన్ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని మాదస్తు రాజేష్ పేర్కొన్నారు.



# అకాల వర్షాలతో పంట నష్టం జరిగిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి.

కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ డిమాండ్.ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల కోరుట్ల నియోజకవర్గం లోని అన్ని మండలాలలో ఇటీవల అకాల వర్షంతో (తుఫాన్) నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు అలాగే కోరుట్ల మండలంలో ఐలాపూర్,చిన్న మెట్పల్లి ఎకిన్ పూర్ ధర్మారం గ్రామాలలో మానుక ప్రవీణ్ కుమార్ రైతులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులను ఆదుకొని ఎకరానికి నష్టపోయిన రైతులకు 50,000 చెల్లించాలని అలాగే చెడిపోయిన మక్కలు వరి ధాన్యాలను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేసి రైతు లేనిదే రాజ్యం లేదు అన్న నినాదంప్రభుత్వం అమలు చేసి ముఖ్యమంత్రి జిల్లా మంత్రి జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి కోరుట్ల నియోజకవర్గం లోని నష్టపోయిన రైతులందరినీ ఆదుకొని అన్ని విధాలుగా సహకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మహాదేవ్ శ్రీనివాస్ బాలే మారుతి విజయ్ కుమార్ యువత నాయకులు సిద్దు విష్ణు ఫిరోజ్ అలాగే రైతులు ఏలేటి అన్వేష్ ఏలేటి నారాయణ వెల్మ సతీష్ ఆర్మూరు గంగారెడ్డి నరేష్ స్పర్శ బాదం లక్ష్మణ్ వెల్మ సంతోష్ గడ్డం రాజారెడ్డి రెబ్బాష్ ఆదిరెడ్డి పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం08నవంబర్2025




# వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తి

కుత్బుల్లాపూర్ నవంబర్ 07 ( ప్రజా గొంతుక ) భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో వందేమాతర గీతాన్ని రచించారు బంకించంద్ర చటర్జీ వందేమాతరం అంటూ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. మన స్వతంత్ర యోధులు. ఆయన రచించిన వందేమాతర గీతానికి నేటికీ 150 సంవత్సరాలు పూర్తయింది. 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మన రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలనుసారంగా127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందానగర్ లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో విద్యార్థులందరూ కలిసి వందేమాతర గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మేనేజ్మెంట్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా మానసిక

## వికలాంగుల శాంతి నిలయంలో అన్న వితరణ



ప్రజా గొంతుక న్యూస్ //బోనకల్ ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ మండల పరిధిలోగల గోవిందాపురం (ఏ ) గ్రామానికి చెందిన రోళ్ళకంటి లెయాన్సిక సెసిరో ఫస్ట్ బర్త్ డే సందర్భంగా బోనకల్ మండల కేంద్రంలోని మానసిక వికలాంగుల శాంతి నిలయంలో అన్న వితరణ చేసిన గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన రోళ్లకంటి రమేష్ సునీత దంపతులు శాంతి నిలయం సిస్టర్స్ లెయాన్సక సెసిరో ను ఆశీర్వదించి రమేష్ సునీత దంపతులకు అభినందనలు తెలియజేశారు ఇటువంటి మంచి కార్యక్రమాలను చేయాలని రోళ్ళకంటి రమేష్ సునీత దంపతుల కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో రోళ్ళకంటి రమేష్ సునీత కుటుంబ సమేతంగా బంధుమిత్రులు తో పాల్గొన్నారు

# స్టేట్ కళా ఉస్తవ్ 2025 సత్త చాటినా గిన్నారపు సేవిత శ్రీ వైష్ణవి






ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం స్థానిక పాల్వంచ నవభారత్ స్కూల్ లో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని గిన్నారపు సేవిత శ్రీ వైష్ణవి స్టేట్ కళా ఉస్తవ్ సింగింగ్ కాంపిటీషన్ లో ద్వితీయ స్థానం కైవశం చేసుకుంది.గత నెలలో కొత్తగూడెం క్లబ్ నందు నిర్వహించిన జిల్లా స్థాయి కళా ఉస్తవ్ సింగింగ్ కాంపిటీషన్ లో మొదటి స్థానం కైవశం చేసుకొని స్టేట్ కళా ఉస్తవ్ కి సెలెక్ట్ అయ్యింది నిన్న హైదరాబాద్ లో వేదికగా రాజేంద్రనగర్ లో జరిగిన కళా ఉస్తవ్ సింగింగ్ కాంపిటీషన్ లో సేవిత శ్రీ వైష్ణవి ద్వితీయ స్థానం గెలుచుకొని అందరి ప్రశంశలు అందుకొని స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్స్ డాక్టర్ నవీన్ నికోలస్.రాధ రెడ్డి చేతులమీదుగా మేమోటం సర్టిఫికెట్ అందుకున్నరు ఇట్టి కార్యక్రమములో తల్లితండ్రులు గిన్నారపు నాగేందర్,అంబికా మాట్లాడుతూ వైష్ణవి స్టేట్ లెవల్ లో ద్వితీయ స్థానం సంపాదించుకోవడం చాలా సంతోషంగా ఉంది మా అమ్మాయి సింగింగ్ లో మాత్రమే కాదు చదువు లో కూడా ఎప్పుడూ ఫస్ట్ ర్యాంక్ వస్తుంది రాబోవు రోజుల్లో అన్ని రంగాల్లో అత్యుత్తమ స్థానం సంపాదించుకోవాలని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు, నవభారత్ స్కూల్ యాజమాన్యం ప్రశంలు తెలిపి అభినందించారు. వైష్ణవి ఈ ఘనత సాధించడం చాలా గర్వకారణం విద్యార్ధిని విద్యార్థులకు వైష్ణవి నిలిచిందని రాబోవురోజుల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు.

# జానకీపురం గ్రామ పంచాయతీకి బీరువా వితరణ...





ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ మండలం జానకిపురం గ్రామానికి చెందిన బొల్లెపోగు సురేష్-నరేష్ అన్నదమ్ములు వారి తల్లిదండ్రులు బొల్లెపోగు రత్తయ్య-మార్తమ్మ జ్ఞాపకార్థం గ్రామపంచాయతీకి బీరువా వితరణ చేయడం జరిగింది.తల్లిదండ్రుల గౌరవార్థం గ్రామపంచాయతీకి బీరువా వితరణ చేయడం పట్ల పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు మరియు నాయకులు వారిని అభినందించారు.

# షైన్ హై స్కూల్ లో నిర్వహించిన చెకుముకి సైన్స్ ఎగ్జామ్



ప్రజా గుంతకల్ న్యూస్ బోనకల్ //ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ ::స్థానిక షైన్ హై స్కూల్ లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి చెకుముకి టెస్ట్ నిర్వహించారు.ఈ ఎగ్జామ్ 8వ, 9వ మరియు 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించారు. కరెస్పాండంట్ అన్సార్ పాషా స్కూల్ కి వచ్చిన చెకుముకి టెస్ట్ పోస్టర్ ని విడుదల చేసారు. క్వశ్చన్ పేపర్స్ సీల్ ని తెరచి సంబంతిత సబ్జెక్టు టీచర్స్ కి అందించారు..ఈ పరీక్ష 2 గంటల నుంచి 3గంటల వరకు నిర్వహించారు... ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ చెకుముకి ఎగ్జామ్ అనేది పిల్లలలో నైపుణ్యాలను పెంపొందించడానికి ఎంత గానో దోహదపడుతుందని అందులోని ప్రశ్నలు పిల్లలను ఆలోచింపచేసే విధంగా ఉన్నాయని ఈ పరీక్ష నిర్వహించిన జనవిజ్ఞాన వేదిక ఖమ్మం వారిని అభినందించారు..ఈ పరీక్ష కరెస్పాండంట్ అన్సార్ పాషా ప్రిన్సిపాల్ శ్వేత సంబంధిత అధ్యాపకులు అయిన వెంకటేశ్వర్లు వెంకట్ నాగుల్ మీరా,ప్రసీత,శాంతా ఆధ్వర్యంలో జరిగింది.

# గంటా రాధ ఆధ్వర్యంలో గిరిజన గోత్తికోయ కుటుంబాలకు చీరల పంపిణీ





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పరిధిలోని కుమ్మరిగూడెం గ్రామంలో గిరిజన ఆదివాసి (గోత్తికోయ) జాతికి చెందిన సుమారు 50 కుటుంబాలకు దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధా ఆధ్వర్యంలో చీరలు,హాట్ బాక్సులు పంపిణీ చేశారు.చీరల పంపిణీ అనంతరం స్వచ్ఛంద సేవలో భాగంగా గ్రామ పరిసరాల్లో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని శుభ్రపరచడం జరిగింది.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ గంటా రాధా మాట్లాడుతూ,ఆదివాసి గిరిజన గోత్తికోయ గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేయడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. ఈ గిరిజన సోదరుల కష్టసుఖాలను దగ్గరగా చూశాక నా మనసు కలచిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా వీరి సమస్యలను గుర్తించి కరెంటు లైన్లు,రహదారులు వేయాలి," అని ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కుమ్మరిగూడెం గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ పై ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్,స్కాలర్ షిప్ లు ఇవ్వాలని కోరుతూ గత 3 రోజులుగా ప్రవేట్ విద్యా సంస్థలు రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ నిర్వస్తున్నాయి.ఈ విద్యా సంస్థల బందుకు మద్దతుగా ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో ప్రభుత్వ జీవో కాగితాలను దగ్ధం చేసింది. అనంతరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్యామ్ ప్రణయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 8500 కోట్ల రూపాయలు విద్యార్థుల స్కాలర్షిప్ల రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయని దీనివలన అనేకమంది విద్యార్థులు విద్యను పూర్తి చేసి సర్టిఫికెట్లు ఇవ్వకుండా పైసలు కెల్లకుండా మిగిలిపోయారని ఈ ఫీజు రీయింబర్స్మెంట్ అనేది విద్యార్థుల మీద ప్రధానంగా ప్రభావం చూపిస్తుందని తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని విద్యాసంస్థల తోటి విద్యాసంస్థల తోటి ప్రభుత్వాలు చర్చలు జరిపి సమస్యని పరిష్కరించుకోవాలని లేనియెడల పిడిఎఫ్ ఆధ్వర్యంలో పోవాల్సి వస్తుందని ప్రకటించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సాగర్ సురేందర్ జీవన్ వర్షిత్ వరుణ్ రాము రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

గండీడ్ నవంబర్ 7ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం పెద్ద వార్వాల్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలని సన్న రకం వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించనున్నట్లు తెలిపారు. ఎంపీడీవో మంజుల,ఫిషరీస్ ఏడి రాధా రోహిణి, ఏవో రాధమ్మ, ఏఈఓ శివలీల,దిగంబర్ రావు, పిఏసిఎస్ డైరెక్టర్ బాలస్వామి,సీఈఓ ఆశన్న, రైతులు, పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు

# సామాన్య భక్తులకు.. అంజన్న మొక్కులు దూరంచేయొద్దు



జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ళ శ్రీనివాస్ ప్రజా గొంతుక/మల్యాల ప్రశాంతంగా దేవుడిని దర్శించుకునేందుకే భక్తులు దూర ప్రాంతాల నుండి దేవాలయాలను సందర్శిస్తుంటారు. మొక్కులు చెల్లించుకునేందుకు కుటుంబసభ్యులతో దైవదర్శనాలకు వెళు తుంటారని అధికారుల పుణ్యమా అని తనివితీరా దేవుడిని దర్శించుకోవడానికి ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాల్సి పరిస్థితి వస్తోంది. జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని తీసుకున్నా ఆర్జిత సేవల టిక్కెట్లు రేట్లు షాక్ కొట్టేలా ఉన్నాయి. పేద, మధ్యతరగతి ప్రజలకు అందనంత దూరంలో టిక్కెట్ ధరలు ఉన్నాయి..దూరం నుంచే దేవుడిని దర్శించుకుని తిరుగుముఖం పట్టాల్సిన పరిస్థితి దాపురించింది. భక్తుల నుంచి వీలైనంత త్వరగా రాబట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.తప్ప భక్తుల భద్రత తావులేకుండా పోయింది. ప్రధాన దేవాలయాల్లో దర్శనం టిక్కెట్ల ధరలు రోజురోజుకూ పెంచేస్తున్నారు. రేట్లు పెంచి సామాన్య ప్రజలకు దేవుడి ని దూరం చేస్తున్నారని జాతీయ మానవ హక్కుల కమిటీ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ళ శ్రీనివాస్ అన్నారు.



# చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో వందేమాతరం గేయాన్ని ఆలపించిన విద్యార్థులు

గండీడ్ నవంబర్ 7 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం మన జాతీయ గేయం వందేమాతరం" 150 వసంతాలు అయిన సందర్భంగా గండీడ్ మండలం చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో వందేమాతరం గేయం యొక్క ప్రాధాన్యత గురించి ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణ దేవి విద్యార్థులకు వివరించారు. తర్వాత వందేమాతరం గేయాన్ని ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణ దేవి, ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, బి. మల్లేష్, కె.వెంకటయ్య విద్యార్థులు పాల్గొన్నారు.




## ఘనంగా వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలు.

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్ 07) :హన్మకొండ జిల్లా శాయంపేట మండలం కాట్రాపల్లి గ్రామంలోని సియస్ఐ బిజెయం ఉన్నత పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్ జూన్ చెరియన్ మరియు ప్రిన్సిపాల్ డి. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అందరూ కలిసి వందేమాతర గీతాన్ని ఆలపించారు ఆనంతరం వందేమాతరం గూర్చిన పోస్టర్ తయారీ పోటీలను నిర్వహించి పిల్లలకు బహుమతులను అందించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు నాయక్,రాజన్న,సత్యం, ప్రవళిక, బిజయ్, శైలజ, జెస్విన్, మౌన్యా, లిబీ విద్యార్థులు పాల్గొన్నారు.




### టీయుసిఐ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను

## జయప్రదం చేయండి : టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఏ ఎంకన్న

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిది అద్దంకి నరసింహారావు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీ యు సి ఐ )ఖమ్మం జిల్లా రాజకీయ తరగతులు నవంబర్ 9వ తేదీన నేలకొండపల్లి మండల కేంద్రంలో వందమందితో నిర్వహించడం జరుగుతుందని, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఏ వెంకన్నతెలిపారు. శుక్రవారం తల్లాడ పట్టణంలో తల్లాడ ఏన్కూర్ ఏరియా కమిటీ సమావేశంలో వారు పాల్గొని ప్రసంగిస్తూప్రస్తుత రాజకీయ పరిస్థితులు కార్మిక వర్గ కర్తవ్యాలు అంశాన్నిటి యు సి ఐ రాష్ట్ర అధ్యక్షులు కేసూర్యం, "భారత కార్మికొద్యమ చరిత్ర" అంశాన్ని రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎల్ పద్మ, "టియుసిఐ నిర్మాణం పని విధానం" అంశాన్ని జిల్లా కార్యదర్శి జి రామయ్య బోధిస్తారని వారు తెలిపారు. కార్మిక వ్యతిరేక యాజమాన్య అనుకూలమైన నాలుగు లేబర్ కోట్లను పార్లమెంట్లో ఆర్డినెన్స్ గా ఆమోదించడం వలన తెలంగాణ రాష్ట్రంలో కార్మికులకు 10 గంటల పని విధానం అమలు వలన కట్టు బానిసలుగా పనిచేయాల్సి వస్తుందని కనుక తక్షణమే పది గంటల పని విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేబర్ డిపార్ట్మెంట్ తీసుకొచ్చిన జీవో నెంబర్ 12న వెంటనే ఉపసంహరించుకోవాలని దీనివలన కార్మికులకు వచ్చే ఇన్సూరెన్స్ ను కోత విధించడం పూర్తిగా నిరాకరించడం జరుగుతుందని, దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని వారు పిలుపునిచ్చారు.ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు జీవో ప్రకారం కాకుండా కాంట్రాక్ట ర్స్ ఇష్టం వచ్చినట్లుగా కార్మికులకు వేతనాలు ఇవ్వడం జరుగుతుందని వారు అన్నారు. ఈ సమావేశం లో జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా తల్లాడ ఏన్కూర్ ఏరియా కమిటీ అధ్యక్షులు పటాన్ నాగుల మీరా కార్యదర్శి డి శ్రీనివాసరావు కార్యవర్గ సభ్యులు డి రమణ ఈ సత్యం సిహెచ్ రాఘవ బడే మియా రాఘవరావు నరేష్ ప్రవీణ్ శ్రీను రమేష్ రంగారావుతదితరులు పాల్గొన్నారు.




## అంగన్వాడి సెంటర్లో వందేమాతరం గేయాన్ని ఆలపించిన విద్యార్థులు

మహమ్మదాబాద్ నవంబర్ 7 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లామహమ్మదాబాద్ మండలం అంగన్వాడి సెంటర్లో వందేమాతరం పాడుతూ శ్రీ బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం జాతీయ గేయాన్ని నేటితో 150 సంవత్సరాలు పూర్తి కావడం జరిగింది ఈవందేమాతరం గేయం భారతీయులలో స్వాతంత్ర్య ఉద్యమం కై ఐక్యతకు మార్గం అయింది.ఈ కార్యక్రమంలో. మాజీ యంపిపి శాంతిరంగ్య నాయక్. అంగన్వాడి టీచర్ లాలిత,సినియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అనంతయ్య, మండల బీసీ సంఘం అధ్యక్షుడు వేణు గౌడ్. తదితరులు పాల్గొన్నారు

### మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న తల్లాడ

## మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు .

కార్యక్రమాలకు పలువురు మండల నాయకులు హాజరుప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిది అద్దంకి నరసింహారావు



తల్లాడ మండలంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు శు క్రవారం పలు కార్యక్రమాలకు హాజరయ్యారు.ఆ మేరకు పలువురు మండల నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు.అన్నారుగూడెం గ్రామంలో ...అన్నారుగూడెం ప్రధాన సెంటర్లో సీనియర్ వెల్డర్ తాళ్లూరి పుల్లారావు చేత ఏర్పాటు చేయబడుతున్న కృష్ణవేణి డ్రిల్లింగ్ అండ్ వెల్డింగ్ షాపును ఆయన ప్రారంభించారు. కష్టమర్లతో సమన్వయంగా ఉంటూ,వృత్తి పట్ల విశ్వాసాన్ని ప్రదర్శించి మంచి లాభాలు పొందుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పులి నరసింహారావు, ఆ పార్టీ యువజన నాయకులు పేరసాని నరసింహారావు, ఉపాధ్యాయులు తాళ్లూరి శ్రీనివాసరావు, నాయకులు తాళ్లూరి రాములు,వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు. మిట్టపల్లి గ్రామంలో ...తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కర్నాటి కృష్ణారెడ్డి వెంకట్రావమ్మ దంపతుల ఏకైక కుమారుడు చిరంజీవి నరేంద్ర రెడ్డి వివాహం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చంద్రుగొండ మండలం,గుర్రంగూడెం గ్రామానికి చెందిన జంగం శ్రీనివాసరెడ్డి సుజాత దంపతుల కనిష్ట కుమార్తె కీర్తి రెడ్డితో వివాహం మిట్టపల్లి గ్రామంలో వైభవంగా జరిగింది.ఈ వివాహ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి దీవించారు.నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని, ఉన్నతమైన స్థితిలో ఉండాలని.ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి,ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దుగ్గిదేవర వెంకటలాల్,మాజీ ఎంపీటీసీ కోవెల కనకయ్య,తల్లాడ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జివిఆర్, బిఆర్ఎస్ పార్టీ మిట్టపల్లి గ్రామ అధ్యక్షులు దొబ్బల సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు పేరసాని నరసింహారావు,నాగేశ్వరరావు,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం కు 150ఏండ్లు నిండిన సందర్భంగా ఈ రచన

రచన : మండికారి బాలాజీఅది నా జాతి నాదం
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



తల్లి భారతి దాస్యశృంఖలాల తెంచగ
పరాయి పాలనను పారద్రోలగ
స్వరాజ్య సాధనకై జరిగిన ఉద్యమానికి
బంకించంద్ర అందించిన వందే మాతరం
స్వాతంత్రోద్యమానికి గానమైనది
విప్లవకారులను నడిపించినది

ఆ వందే మాతర గీత%శీ
%రవీంద్రుడు సమకూర్చిన స్వరం
భారతమాతకు చేసే వందనం
స్వతంత్ర సంగ్రామ%శీ%లో మ్రోగిన శంఖారావం
కోట్లాదిమందిని కదిలించిన నినాదం

వీరులకు దొరికిన ఊతం
బ్రిటీషోళ్ల గడ గడ లాడించిన ఆయుధం
వీరులు ఒడిసిపట్టి చేసిన రణ%శీ
%సంగ్రామం నడిపినవారికిది రణతంత్రం
శ్లోకమై నడిపించిన సంగ్రామం
శత్రువుల పారద్రోలిన బ్రహ్మాస్త్రం
సామాన్య జనుల ఆలాపానం
కోట్లమంది భారతీయుల ఐక్యతా మంత్రం

విప్లవ%శీ% శాంతి రెండింటికిదే మార్గం
శూరులు ధీరులు త్యాగుల కయిందిదైవం
తెచ్చింది దేశానికి స్వాతంత్ర్యం
చేసింది భారత మాతకి జయకారం
150ఏళ్లయినా చెరగని నాదం
నిత్యం మ్రోగుతూనే ఉంది వందే మాతరం జయ భారత వందే మాతరం

## ప్రజల కళ్ళకు గంతలు ఇంకా ఎన్నాళ్ళు కడతారు





మహమ్మదాబాద్ నవంబర్ 7 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లామహమ్మదాబాద్ మండల కేంద్రం లో జరుగతున్న అక్రమ నాలా పర్మిషన్ పై కొనసాగుతున్న వివాదాస్పద స్థలం దగ్గర సామాజిక కార్యాకర్తలు టెంట్ వేసుకొని కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు సామజిక కార్యకర్త గోపాల్ మాట్లాడుతూ గ్రామా అవసరాలకోసం తీసుకున్న స్థలాలు. వాటిలో కట్టిన ఇండ్లు అన్యాక్రాంతం అవుతున్న గ్రామ ప్రజలు ఎన్నోసార్లు అధికారులకు 2023 నుండి పిర్యాదు చేసిన అధికారులు కళ్ళకు గంతలు కట్టుకొని ఉన్నారా.. అని అన్నారు మాజీ సర్పంచ్ రాజేశ్వర్ మాట్లాడుతూ గ్రామ కంఠం భూములకు రైతు బందు తీసుకొని మళ్ళీ దాన్ని నాలా పర్మిషన్ తో అమ్మడం చాలా గోరమైన చర్య అని అన్నారు ఈ కార్యక్రమంలో. రాజేశ్వర్,దిడ్డి కాడి గోపాల్, చింతకింది కేశవులు,వడ్ల వెంకటయ్య, కుర్వ కృష్ణ,యూవజన సంఘ సభ్యులు తదితరు పాల్గొన్నారు..



## వందేమాతరమా వందనాలు..

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు.
దేశ జాగృతికి మేల్కొల్పు గీతమా
బెంగాల్ నవల ఆనందమఠం నేపథ్యమా
బకింగ్ చంద్ర కలములో కదిలిన గేయమా
దేశ సుఖశాంతులను కోరిన ఆలాపనమా
జాతీయ గీతంగా పరిణామక్రమమా
జాతి ఒక్కటైన జోస్యం ముద్రణమ
మతాలు ఎరగని హితమే ఆతృతమా
పుడమినేల పుట్టుకకు అమ్మతనమా
తెల్లదొరల తెంపరితనం తెంచిన తత్వమా
రవీంద్రనాథ్ ఠాగూర్ ఆలపించిన గానమా
వందేమాతరమా వంద కోట్ల స్తోత్రమా
ఒకటిన్నర శతాబ్దపు ఏళ్ల జననమా
జపిస్తాం జాతి గౌరవం నిలిపే భావమా
వందేమాతరమా వందనాలు వందనాలు!!

ఇట్లు,
రేఖల ప్రభాకర్
డి ఈ ఈ



### తల్లాడ గ్రామ పంచాయితీ నందు ఘనంగా

## జరిగిన వందేమాతరం గీతాలాపన..

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ గ్రామ పంచాయితీ నందు ఘనంగా జరిగిన వందేమాతరం గీతాలాపన... ది: 07.11.2025 వ తేదీన ఉదయం 09.50 నిమిషాలకు స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభత్వ%శీ% ఆదేశానుసారం వందేమాతరం గేయం రచించి నేటితో 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది... ఈ సందర్భ%శీ% గా ఎంపీడీవో శ్రీ ఏనుగు సురేష్ బాబు గారు మాట్లాడుతూ వందేమాతరం గీతాన్ని బంకించంద్ర ఛటర్జీ గారు నంవంబర్ 7 1875 లో రచించారని తొలిసారి ఛటర్జీ వ్రాసిన ఆనంద్ మఠ్ నవలలో ప్రచురించడం జరిగిందని తెలిపారు... ఈ గీతం ద్వారా మొత్తం భారతావని స్ఫూర్తితో నింపబడింది అని ఈ స్ఫూర్తితో తోనే స్వాతత్ర్యోద్యమంలో భారత ప్రజలు పాల్గొన్నారని తెలిపారు... ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి గారు, మేజర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి కృష్ణారావు గారు, సీనియర్ అసిస్టెంట్లు మధుకర్ రెడ్డి గారు, స్టాలిన్ గారు, %=×% ఖాజా మొయినుద్దీన్ గారు, గ్రామ పంచాయితీ కార్యాలయ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు...

### "వందేమాతరం"గేయానికి 150 యేండ్లు పూర్తి.

## "మద్దూరు జూనియర్ కళాశాలలో "వందేమాతరం" గేయాలాపన"

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్:07::మద్దూరు,న్యూస్:స్వాతంత్ర ఉద్యమంలో ప్రజల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి 150 యేండ్లు పూర్తయింది, ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో శుక్రవారం ఉదయం సామూహికంగా వందేమాతరం గేయాలాపన చేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, మద్దూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వందేమాతరం గేయాన్ని విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం వారు ఆలపించారు. ఈ సంధర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కే.శ్రీనివాస్ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో వందేమాతర గీతాన్ని రచించారని, బంకించంద్ర చటర్జీ వందేమాతరం అంటూ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని. ఆయన రచించిన వందేమాతర గీతానికి నేటికీ 150 సంవత్సరాలు పూర్తయింది విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.శ్రీనివాస్, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.





RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం08నవంబర్2025



# వందేమాతరానికి 150 ఏళ్లు దేశభక్తి జ్వాలలతో నెక్కొండ ప్రతిధ్వనించింది


ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం జాతీయ గేయం వందేమాతరం రచనకు 150 సంవత్సరాలు 1875 నవంబర్ 7 న వందేమాతరం గేయం రచించిన బంకిమ్ చంద్ర చటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండల కేంద్రంలో దేశభక్తి ఉత్సాహం ఉరకలేసింది మార్కెట్ ఆవరణలో పాఠశాలల్లో కాలనీల్లో ప్రజా వేదికలపై వందేమాతరం గీతాలాపన ప్రతిధ్వనించిందిపల్లె నుంచి పట్టణం దాకా వందేమాతరంనినాదాలు మారుమ్రోగాయిపిల్లల నుంచి పెద్దల దాకా అందరూ తల్లి భారతమాతకు వందనములు అర్పించారునెక్కొండ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులుజి పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి గేయాన్ని ఆలపించారుతమ 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివిన పాఠశాల వేదికపై నిలిచి గీతం పాడిన పూర్వ విద్యార్థులు మాణిక్యం తొ పాటు సీఐ సన్నాయిల శ్రీనివాస్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారువందేమాతరం 150వ వసంతం మనందరికీ గౌరవ దినం అంటూ వారు గర్వంగా తెలిపారుపట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈడునూరి సాయికృష్ణ పిలుపు మేరకు పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారుపలువురు నాయకులు మాట్లాడుతూవందేమాతరం కేవలం గేయం కాదు ఇది దేశాత్మక గౌరవానికి ప్రతీక తల్లి భారతమాతకు మన అర్చనఅని అన్నారుపిల్లలు జాతీయ పతాకాలతో ఊరంతా దేశభక్తి నినాదాలు చేశారుసంస్కృతి భక్తి ఐక్యత సమన్వయమై నెక్కొండ మొత్తం వందేమాతరం స్వరంతో మార్మోగింది



# ఘనంగా వందేమాతరం 150వ వార్షికోత్సవ వేడుకలు.

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 07:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని..ఎంపియుపిఎస్ గుమ్మడవల్లి పాఠశాలలో వందేమాతరం గేయం 150వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.1875లో ప్రముఖ సాహితీవేత్త,దేశభక్తుడు బంకిమ్ చంద్ర చటోపాధ్యాయ రచించిన వందేమాతరం గేయం భారత స్వాతంత్ర్య సమరయోధులకు స్ఫూర్తినిచ్చిన గేయంగా నిలిచిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఆయన రచించిన ఆనందమఠం నవలలో ఈ గేయం తొలిసారిగా చోటుచేసుకుంది.భారతమాత పట్ల అపారమైన మమకారం,గౌరవం ఈ గీతంలో ప్రతిబింబిస్తుందని విద్యార్థులు వివరించారు.కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు ఎం.ధర్మనాయక్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం గేయం భారతీయులలో జాతీయ చైతన్యాన్ని నింపిన పవిత్ర గీతం అని తెలిపారు.పంచాయతీ కార్యదర్శి శైలమ్,కారోబార్ శంకర్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థులు వందేమాతరం గేయాన్ని ఆలపించి,దేశభక్తి నినాదాలతో కార్యక్రమాన్ని అలరించారు.చివరగా అందరూ ఏకస్వరంతో వందేమాతరం... వందేమాతరం...! అంటూ దేశభక్తి జ్వాలను రగిలించారు.ఎం. ధర్మనాయక్, ప్రధానోపాధ్యాయులు, ఎంపియుపిఎస్ గుమ్మడవల్లి

# ప్రమాదాల రహదారిని పట్టించుకోని అధికారులు





ప్రజా గొంతుక, అక్టోబర్ 7 ప్రతినిధి గ్రేటర్ వరంగల్ నగరంలోని 14వ డివిజన్ పరిధిలోని వెంకట సాయి కోల్డ్ స్టోరేజ్ ముందు నుంచి గొర్రెకుంట, ఏకశిలా జంక్షన్ ఏనుమాముల మార్కెట్ మార్గం వరకు రోడ్డు ప్రమాదాల రహదారిగా మారింది. నాలుగు అడుగుల లోతులో గుంతలు, అసమతలతలతో రహదారి దయనీయ స్థితిలో ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కోల్డ్‌స్టోరేజ్‌కు సంబంధించిన భారీ లారీలు ప్రతిరోజు వెళుతుండటంతో రోడ్డు పరిస్థితి మరింత దారుణమైంది. టూ వీలర్ వాహనదారులు తరచుగా పడిపడి గాయాలపాలవుతుండగా, విద్యార్థులు, పాదాచారులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ లేకపోవడంతో వర్షకాలంలో నీరు నిలిచి ప్రయాణం అసాధ్యమవుతోంది.ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు మాటేటి బాలకృష్ణ, డా. జన్ను కళ్యాణ్ చక్రవర్తి, జన్ను మల్లయ్య, రాజేందర్, రామకృష్ణ, గడ్డం రాజు తదితరులు డిమాండ్ చేశారు....



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి నర్సింహా నేతృత్వంలో గడపగడపకు ప్రచారం.

ఎర్రగడ్డ డివిజన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ఉత్సాహం(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 07:)జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నందిగామ నర్సింహా ఎర్రగడ్డ డివిజన్ కోఆర్డినేటర్‌గా గడపగడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సింహా మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు,రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ,ప్రతి దుకాణానికి వెళ్లి వివరించామని తెలిపారు.పార్టీ కోసం ప్రాణమిచ్చే కార్యకర్తలు ఇక్కడ కనిపిస్తున్నారని,ప్రజలు కాంగ్రెస్‌పై చూపుతున్న అభిమానం చూస్తుంటే పార్టీ విజయం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.పొద్దున్నుంచి సాయంత్రం వరకు తిరుగుతున్నా మాకు అలసట అనిపించదు.ప్రజల్లో ఉత్సాహం చూస్తుంటే కాంగ్రెస్ తప్పక గెలుస్తుందన్న నమ్మకం మరింత పెరుగుతోంది అని నర్సింహా తెలిపారు.ప్రజలు హస్తం గుర్తుపై ఓటు వేసి నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో సంగం భాస్కర్ గౌడ్,సోలిపేట అనంతరెడ్డి,జల.కృష్ణ తదితర స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ. స్వల్ప గాయాలతో యువకులు:

సత్తుపల్లి నవంబర్ 7, ప్రజా గొంతుక న్యూస్ : పాత సెంటర్ రింగ్ వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ స్వల్ప గాయాలతో ద్విచక్ర వాహనదారులు బయటపడ్డారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణం పాత సెంటర్ రింగ్ వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ. ద్విచక్ర వాహనం పై నుండి పక్కకు పడి సురక్షితంగా బయటపడ్డ ఇద్దరు యువకులు. ప్రధాన రహదారిలో పాత సెంటర్ రింగ్ రోడ్ వద్ద కుడివైపున గల కాకర్లపల్లి రోడ్డు వైపుకి టర్న్ తీసుకునేందుకు యువకులు సడన్ గా బ్రేక్ వేయడంతో , వెనక నుంచి వచ్చే అశ్వరావుపేట నుండి ఖమ్మం వైపు వెళుతున్న లారీ ముందు భాగం ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో , పైనున్న ఇద్దరు యువకులు పక్కకు పడిపోయారు . లారీ డ్రైవర్ చాకచక్యంగా బ్రేక్ వేయడంతో 2 మీటర్లు బైక్ ని లారీ ముందుకు నెట్టుకు వెళ్ళింది. బైక్ ఒకవైపు కొంతమేర డ్యామేజ్ అయినా కింద పడ్డ ఇద్దరు యువకులు సురక్షితంగా ప్రాణాలతో బయటపడటంతో , అక్కడ ఉన్న స్థానికులు ఏ విధమైన ప్రాణ నష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు..

# నవీన్ యాదవ్ కు యాదవ సంఘం మద్దతు




చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా పోటీ చేస్తున్న వల్లాల నవీన్ యాదవ్ కు మద్దతుగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం నుంచి యాదవ సంఘం జాతీయ ఉపాధ్యక్షు డు చిలకల శ్రీనివాస్ యాదవ్,రాష్ట్రం మహిళా అధ్యక్షురాలు తండూ ఉపేందర్ యాదవ్ చౌటుప్పల మండల యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, మెండే బుచ్చయ్య యాదవ్ యాదవ సంఘం మండల ప్రధాన కార్యదర్శి గంగనబోయిన వెంకటేష్ యాదవ్ మండల యాదవ సంఘం ఉపాధ్యక్షులు గజ్జి పాండు యాదవ్ యాదవ్ సంగం మండల ప్రధాన కార్యదర్శి మార్గం నరసింహా యాదవ్ యాదవ సంఘం మండల నాయకులు అవిశెట్టి నరసింహా యాదవ్ పాలుగోనాటం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారీ మెజార్టీతో గెలుపొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



# వందేమాతరానికి 150 ఏళ్లు దేశభక్తి జ్వాలలతో మోతే ప్రతిధ్వనించింది

ప్రజా గొంతుక భూంపల్లి //సిద్దిపేట జిల్లా స్టాప్ రిపోర్టార్ సిద్దిపేట జిల్లా భూంపల్లి మండలంలో జాతీయ గేయం వందేమాతరం రచనకు 150 సంవత్సరాలు. 1875 నవంబర్ 7 న వందేమాతరం గేయం రచించిన బంకిమ్ చంద్ర చటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మోతే గ్రామంలో దేశభక్తి ఉత్సాహం ఉరకలేసింది గ్రామపంచాయతీ ఆవరణలో వందేమాతరం గీతాలాపన ఆలపించారు, గ్రామంలోవందేమాతరంనినాదాలు మారుమ్రోగాయిగ్రామ పంచాయతీ లొ గల స్థానిక ఉద్యోగులు తల్లి భారతమాతకు వందనములు అర్పించారు. కార్యక్రమంలొ పంచాయతీ సెక్రటరీ మమత, అంగన్వాడీ టీచర్లు రమక్క, స్వరూప, మమత, ఐకేపీ విఓఏ చల్మెడ పావని, ఆశవర్కర్లు లలిత, జ్యోతి,మీ సేవ ఆపరేటర్ ఆల్వాల శ్రీనివాస్, గ్రామ లై న్ మాన్ రమేష్, కారోబారి దేవాని నర్సింలు మహిళా సంఘం అధ్యక్షురాలు తార మరియు పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలకు రూ.కోటి ఇవ్వాలి



బిధర్నా చేసిన వారిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి రోడ్డు విస్తరణ వేగవంతం చేయాలి ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కవితక్క వెల్లడి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 07:) రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ వద్ద టిప్పర్ %-% ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.కోటి పరిహారం ఇవ్వాలని ఎమ్మెల్సీ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ( ఎమ్మెల్సీ కవిత) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో పీఎంఆర్ మెడికల్ కళాశాలలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ప్రమాదం ఏ విధంగా జరిగింది.. ఎక్కడికి వెళ్తున్నారు.. వారి కుటుంబ స్థితిగతులు, అందుతున్న చికిత్సపై వాకబు చేశారు.అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. చేవెళ్ల బస్సు రోడ్డు ప్రమాదం (చేవెళ్ల బస్సు రోడ్ ఆక్సిడెంట్) జరిగి 19 మంది మృత్యువాత పడడం, 30మందికి పైగా గాయాలు కావడం ఎంతో విచారకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదంలో మృతిచెందిన, గాయపడ్డ వారంతా నిరుపేదలేనన్నారు. గాయపడ్డ వారికి మరో ఆరు నెలలు చికిత్సలు, విశ్రాంతి అవసరం. వీరికి ఒక్కొక్కరికి రూ. 10 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ప్రమాదానికి ప్రాథమిక బాధ్యత వహించాలన్నారు. ఎన్ హెచ్ 163 లో నిర్మాణ లోపాలు ఉన్నాయన్నారు.ఈ రోడ్డు రెండు వైపులా కుంగిపోయింది. దీనివల్ల వాహనచోదకులు రోడ్డు మధ్యలో నుంచి ప్రయాణించేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ %-% బీజాపూర్ జాతీయ రహదారి (హైదరాబాద్ %-% బీజపూర్ నేషనల్ హైవే) విస్తరణకు నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నాయన్నారు. ఎన్జిటిలో మర్రి వృక్షాలను పరిరక్షించాలని పర్యావరణ ప్రేమికులు కేసు వేశారు. ఈ కేసును ఉపసంహరింపజేయడంలో ఇన్నాళ్లు గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు అలసత్వం వహించాయన్నారు. హెచ్ 163 విస్తరణను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు.ఈ రోడ్డు రెండు వైపులా కుంగిపోయింది. దీనివల్ల వాహనచోదకులు రోడ్డు మధ్యలో నుంచి ప్రయాణించేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ %-% బీజాపూర్ జాతీయ రహదారి (హైదరాబాద్ %-% బీజపూర్ నేషనల్ హైవే) విస్తరణకు నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నాయన్నారు. ఎన్జిటిలో మర్రి వృక్షాలను పరిరక్షించాలని పర్యావరణ ప్రేమికులు కేసు వేశారు. ఈ కేసును ఉపసంహరింపజేయడంలో ఇన్నాళ్లు గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు అలసత్వం వహించాయన్నారు. హెచ్ 163 విస్తరణను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు.రోడ్డు ప్రమాద బాధితులు ప్రజలు రోడ్డు విస్తరణ చేపట్టాలని తాండూరు (తండూర్) లో ధర్నా చేశారు. వీరి బాధను ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. కానీ ధర్నా చేసిన 30మందిపై కేసులు నమోదు చేయడం పట్ల ఆమె మండిపడ్డారు. నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం ఆమె బస్సు ప్రమాద సంఘటనా స్థలం కు వెళ్లి పరిశీలించారు.ఈ సందర్శణలో గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, ముస్లిం మైనార్టీ సెల్ జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ముస్తఫా తదితరులు ఉన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# బోల్తాపడిన లారీ, పలువురికి గాయాలు.





ట్రాఫిక్ క్లియర్ చేసిన ఎస్ఐ వెంకటేష్.:సత్తుపల్లి నవంబర్ 7 ప్రజా గొంతుకు న్యూస్:తల్లాడ రింగ్ రోడ్ లో బోల్తాపడిన లారీ.స్పందించిన తల్లాడ ఎస్సై వెంకటేష్రెండు జెసిపిల సాయంతో,లారీ,కట్టెలను తొలగించి.ట్రాఫిక్ క్లియర్ చేసిన ఎస్ఐ వెంకటేష్. ఖమ్మం జిల్లా తల్లాడ రింగ్ రోడ్ లో బోల్తాపడిన లారీ, పలువురికి గాయాలు, తప్పిన పెను ప్రమాదం. వెంటనే స్పందించిన తల్లాడ ఎస్సై వెంకటేష్ తన సిబ్బందితో ఘటనా స్థలాన్ని చేరుకొని రెండు జెసిబిల సాయంతో లారీని కట్టెలను తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేయించారు. ఈ సందర్భంగా స్పందించిన ఎస్సై ఇలాంటి ప్రాణనష్టం జరగకముందే స్పందించి చర్యలు చేపట్టినందుకు స్థానికులు ఎస్సై కు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలుగు రాష్ట్రాలలో 1300 మంది విద్యార్థులకు చేయూత. బిగ్ హెల్ప్ స్వచ్ఛంద సేవా సంస్థ.





సత్తుపల్లి నవంబర్ 7, ప్రజా గొంతుక న్యూస్:నిరుపేద విద్యార్థులకు ఆశాకిరణం.బిగ్ హెల్ప్ స్వచ్ఛంద సేవా సంస్థ.తెలుగు రాష్ట్రాలలో 1300 మంది విద్యార్థులకు చేయూత.అమెరికాలో స్థిరపడ్డ ప్రవాస భారతీయులచే తెలుగు రాష్ట్రాలలో 2001లో స్థాపించబడింది బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ.ఈ సంస్థ విద్యార్థికి తోడ్పడటమే లక్ష్యంగా ముందుకుసాగుతోంది. ఈ సంస్థ 2001 ఏప్రిల్లో ఆంధ్రప్రదేశ్లో కార్యకలాపాలు ప్రారంభించింది. తొలి ప్రాజెక్టును 2002లో నల్గొండ జిల్లా నాగార్జునసాగర్, గుంటూరు జిల్లా విజయపురి సౌత్ ప్రాంతంలో సంస్థ చైర్మన్ షేక్ చాంద్ పాషా ఆధ్వర్యంలో ప్రారంభించింది.సంస్థ ప్రధాన ఉద్దేశ్యం.లింగ, కుల, మత భేదాలు లేకుండా పేద, అనాధ విద్యార్థులకు విద్యా అవకాశాలు కల్పించడం. విద్యార్థులలో విద్య, ఆరోగ్య అవగాహన, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత పెంపొందించడం వంటి లక్ష్యాలతో పలు పథకాలు చేపడుతోంది. ముఖ్య కార్య కలాపాలు పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం ప్రభుత్వ పాఠశాలల నగదు మౌలిక వసతుల అభివృద్ధి .ఉత్తమ ప్రతిభావంతులకు నగదు బహుమతులు. అనాధ,వికలాంగ,బంధువులైన విద్యార్థులకు సదుపాయాలు. రాష్ట్రవ్యాప్త టాలెంట్ టెస్టులు.పబ్లిక్ లైబ్రరీల ఏర్పాటు క్రీడా పోటీలు వేసవి శిబిరాలు పర్యావరణ అవగాహన కార్యక్రమాలుస్వయం ఉపాధి శిక్షణా కేంద్రాలు ఉన్నత విద్యా ప్రోత్సాహంతెలుగు రాష్ట్రాలలో 52 ప్రాజెక్టులు: ప్రస్తుతం తెలంగాణలో 26 ప్రాజెక్టులు, ఆంధ్రాలో 26 మొత్తం 52 ప్రాజెక్టులు తెలుగు రాష్ట్రాలలో కొనసాగుతున్నాయి.1300 మంది విద్యార్థులకు లబ్ధి. మొత్తం రెండు తెలుగు రాష్ట్రాల్లో 1300 మంది విద్యార్థులు సంస్థ సహాయాన్ని పొందుతున్నారు.ఖమ్మం జిల్లాలో మొట్టమొదటిసారిగా సింగరాయపాలెంలో స్పాన్సర్ ఎ చైల్డ్ పథకాన్ని ప్రారంభించారు. అనంతరం కొదుమూరు, బీ.గంగారం, సత్తుపల్లి, కుర్నవల్లి, కుంచపర్తి ఉన్నత పాఠశాలలో ప్రాజెక్టులు కొనసేవ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. సత్తుపల్లి ప్రాంత ప్రాజెక్టులు:2014%–%15లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బీ.గంగారంలో ప్రాజెక్టు ప్రారంభమైంది. షేక్ లాల్ మొహమ్మద్ ప్రాజెక్ట్ డైరెక్టర్గా, ఎస్.కే. భాషావలి చైర్మన్గా బాధ్యతలు స్వీకరించారు. గత 11 ఏళ్లుగా ఈ ప్రాజెక్టు అనేకమంది నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తోంది.ప్రస్తుతం షేక్ లాల్ మొహమ్మద్ఖమ్మం జిల్లాలో 6 ప్రాజెక్టులకు బిగ్ హెల్ప్ జోనల్ డైరెక్టర్గా నియమించబడి, పలు పాఠశాలల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. గంగారం ప్రాజెక్టులో టాయిలెట్స్, సత్తుపల్లి ప్రాజెక్టుకు సైన్స్ ల్యాబ్ సామగ్రి, కుర్నవల్లి ప్రాజెక్టుకు టేబుల్స్, చెయిర్లు సంస్థ ద్వారా అందించబడ్డాయి. ఈ ఏడాది నుంచి గోల్డెన్ స్టార్ అవార్డు.ఈ విద్యా సంవత్సరం నుంచి 6 నుంచి 10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు (గోల్డెన్ స్టార్) మెరిట్ అవార్డును అందజేస్తున్నారు.



# నవీన్ యాదవ్ గెలుపే మా లక్ష్యం

– కాజీపేట కాంగ్రెస్ నాయకుల ఉత్సాహభరిత ప్రచారంకాజీపేట మండలం, నవంబర్ 7 (ప్రజా గొంతుక) ప్రతినిధిహైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలవాలని ఆకాంక్షిస్తూ కాజీపేట మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా ప్రచారంలో పాల్గొన్నారు.వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు మరియు రాష్ట్ర ఆయిల్ సీడ్స్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పిలుపు మేరకు శుక్రవారం నగరానికి చేరుకున్న కాజీపేట నాయకులు ఇంటింటికీ పర్యటించారు. ఓటర్లను కలుసుకొని నవీన్ యాదవ్ గెలుపు కాంగ్రెస్ బలోపేతానికి అవసరమని వివరించారు.ప్రచార బృందంలో కాజీపేట మండల పార్టీ అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి, 46వ డివిజన్ కాంటెస్టింగ్ కార్పొరేటర్ వస్కుల శంకర్, 46వ డివిజన్ అధ్యక్షుడు వస్కుల నాగరాజు, 44వ డివిజన్ అధ్యక్షుడు రాజారపు స్వామి, మాజీ వైస్ ఎంపీపీ బిల్లా రవీందర్, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘు చందర్, 64వ డివిజన్ కాంటెస్టింగ్ కార్పొరేటర్ బైరిలింగమూర్తి, సీనియర్ నాయకులు కాగిత శ్రీనివాస్, చీమల రాజ్కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు రాజారపు కిరణ్, నాగపురి శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ వల్లాల దయాకర్, తీగల ప్రభాకర్, మాదాసి సునీల్, జక్కుల నవీన్, జన్ను అజయ్, పుల్ల అనిల్, జక్కుల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.ప్రచారం అనంతరం నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం తెలంగాణ అభివృద్ధికి బలమవుతుంది. రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు మరింత వేగంగా అమలు కావడానికి ఆయన గెలుపు దోహదం చేస్తుంది," అని తెలిపారు.

## బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు

# ఘనంగా వందేమాతర గేయాలపన








ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు వందేమాతర గీతం 150వ జయంతి సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ అధ్యక్షతన వందేమాతర గీతాన్ని పాడడం జరిగింది. వందేమాతరం గీతం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి. తిరుపతి రావు. మాట్లాడుతూ బకింగ్ చంద్ర చట్టోపాధ్యాయ్ వందేమాతరం గేయాన్ని 1870 ప్రాంతంలో సంస్కృతం మరియు బెంగాలీ భాషల మిశ్రమంలో వ్రాయబడింది. వందేమాతరం అంటే తల్లికి వందనం భరతమాతకు అర్పించిన ఒక గాఢమైన గౌరవం ప్రేమ మరియు దేశభక్తి గేయం. తరువాత ఆయన ఈ గేయాన్ని తన ఆనందమఠం గ్రంథములో 1882 వ సంవత్సరంలో ప్రచురించారు. మహాకవి రవీంద్రనాథ్ ఠాగూర్ వందేమాతరం గేయంలో గాఢతను దించాడు, 1896 కలకత్తాలో భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో ఠాగూర్ స్వయంగా వందేమాతరం గేయానికి బాణీ కట్టి ఆలపించాడు. బకింమ్ చంద్ర చటర్జీ (1895) మరణానంతరం ఈ గేయం ఆవశ్యకతను దేశం అర్థం చేసుకుంది. 1905 లో బెంగాల్ విభజన సమయంలో ఇది స్వదేశీ ఉద్యమానికి చిహ్నంగా మారింది. 1950 జనవరి 24న భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఈ గీతాన్ని జాతీయ గేయం హోదాను ఇస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. స్వాతంత్ర ఉద్యమంలో ఒక విప్లవ గేయం లా ప్రజలకు చేరువైంది. భారతీయులు ఎవరు కలిసిన వందేమాతరం నినాదంతో పలకరించుకునేవారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జోనాథన్ బాబు రాజేంద్ర కుమార్ లక్ష్మీకాంతం పద్మావతి రామకృష్ణ రమేష్ రాజేంద్ర, ప్రియ కుమార్ రెడ్డి యు డి సీ మదర్ సాహెబ్ ఎల్ డి సి జస్వంత్ రికార్డ్ అసిస్టెంట్ బుజ్జమ్మ అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.


# మెగా జాబ్ మేళా" పోస్టర్ఆవిష్కరణ



ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 7/ కొత్తగూడెం లో జరిగే "మెగా జాబ్ మేళా" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు మాట్లాడుతూ 2025 నవంబర్ 16 ఆదివారం ఉదయం 9 గంటలకు, కొత్తగూడెం క్లబ్, ఆర్టీసీ బస్టాండ్ ప్రక్కన "మెగా జాబ్ మేళా" జరుగనుందని, ఈ జాబ్ మేళా కార్యక్రమము ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో మరియు కొత్తగూడెం ఏరియా సింగరేణి వారి సహకారంతో జరుగుతుందని ఈ జాబ్ మేళాలో ప్రైవేట్ కంపెనీలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ప్రకటించారు.నిరుద్యోగ యువత ఈ మెగా జాబ్ మేళా అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని అధిక సంఖ్యలో కార్యక్రమానికి హాజరై జీవనభృతికి అవసరమైన ఉద్యోగాలను పొందుకోవాలన్నారు.ఈ జాబ్ మేళాలో పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, ఎంబీఏ, పీజీ, ఫార్మసీ వంటి అర్హతలతో 18 నుండి 40 ఏళ్ల వయస్సు గల యువతీ యువకులు పాల్గొనవచ్చని, అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరయ్యేటప్పుడు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజు ఫోటోలు, వాటి జిరాక్స్ కాపీలు వెంట తీసుకురావాలని అన్నారు.అలాగే " మెగా జాబ్ మేళా " ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు తో పాటు కొత్తగూడెం ఏరియా ఎఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జున రావు, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, ఎస్ఓటు జిఎం జివి కోటిరెడ్డి, ఎజిఎం ( సివిల్) సిహెచ్ రామకృష్ణ, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, డిజిఎం (ఐఈ) ఎన్. యోహాన్, డివై పిఎం జి. హరీష్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సామూహిక వందేమాతరం గీతాలాపన లో పాల్గొన్న.. ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. శ్రీజ







ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఖమ్మం :: వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటీతో 150 ఏళ్లు పూర్తయ్యాయని తెలిపారు. వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి, భారతదేశం ఒకటే అని గర్వంగా చెబుతుందని అన్నారు.ఈ గీతం మన దేశ ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ ఈ భావనను మనసులో నిలుపుకోవాలని తెలిపారు.వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్నట్లు ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య పోరాట ఉద్యమ స్ఫూర్తికి ఊతమిచ్చిన వందేమాతర గేయం

చౌటుప్పల్:( ప్రజా గొంతుక న్యూస్) స్వాతంత్ర పోరాట ఉద్యమ స్ఫూర్తికి ఊతమిచ్చిన వందేమాతర గేయమని సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ అన్నారు.బంకిం చంద్ర ఛటర్జీ రచించి నేటికీ150 వసంతాలు పూర్తయిన సందర్భంగా మండల పరిధి పంతంగి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలోని రైతులతో కలిసి వందేమాతరం గేయం ఆయన ఆలపించారు.ఆయన మాట్లాడుతు..వందేమాతర గీతం 150 ఏళ్లుగా భారతీయుల హృదయాలు సజీవంగా ఆలపిస్తూనే ఉండడం గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో రైతులు చినుకని నర్సింహా, వెంకటేష్, సాయిలు, మల్లేష్, అనిత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు లబ్దిదారులకు పర్యావరణ రహిత బ్యాగులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.




(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్:07::మద్దూరు,న్యూస్:: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు లబ్దిదారులకు ఈనెల నుండి సన్న బియ్యంతో పాటు ప్రతి ఒక్కరికి పర్యావరణ రహిత బ్యాగులను పంపిణి చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో భాగంగా, మద్దూరు మండలం, గాగిళ్ళాపుర్ గ్రామంలో, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బండి బాలయ్య, జిల్లా నాయకులు బోయిని శ్రీనివాస్, మండల నాయకులు ఇట్టబోయిన కనకచంద్రం, యూత్ కాంగ్రెస్ నాయకులు సుంకోజు శ్రీశైలం, బండి గణేష్, మేక శ్రీనివాస్, చింతల శ్రీనివాస్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం రేషన్ షాప్ నందు రేషన్ దారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాటన్ బ్యాగులను డీలర్ వేణు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్న రకం బియ్యం ఇవ్వడం ప్రజల్లో ఆనందాన్ని కలిగించిందని అన్నారు. అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలియజేశారు. కాటన్ బ్యాగులు తీసుకున్న వారిలో దండ్ల కనకయ్య, భాషమైన కనకయ్య, బోడపట్ల నరసవ్వ, బోడపట్ల మౌనిక, చంద భద్రయ్య తదితరులు ఉన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం08నవంబర్2025

# ఎన్ హెచ్ 65,167 రోడ్ల వెంట

## మద్యం దుకాణాలకు పర్మిషన్లు ఇవ్వవద్దు




ఎక్సైజ్ డిపార్ట్మెంట్,నేషనల్ హైవే అథారిటీ కి ఫిర్యాదు చేసిన పందిరి యల్లారెడ్డిప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ జనావాసాల మధ్య నేషనల్ హైవే 167, ఎన్ హెచ్ 65 వెంబడి మద్యం షాపులు బెల్ట్ షాపులను ఏర్పాటు చేయడం వల్ల రోడ్ల వెంట పయనించే వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు నేషనల్ హైవే అథారిటీలు స్పందించి మున్సిపాలిటీలలో మండల కేంద్రాలలో నేషనల్ హైవే 65,167 వెంబడి మద్యం షాపులు,బెల్టు షాపులు,బార్ లు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారుల ప్రాణాలను కాపాడాలన్నారు. రోడ్లపై మద్యం సేవించడంతో మహిళలు ఒంటరి మహిళలు రోడ్లపై నడిచే పరిస్థితి లేదన్నారు రోడ్లపై వాహనాలు నిలిపి ట్రాఫిక్కు ఇబ్బందులు ఏర్పడుతున్నందున కఠిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు మద్యానికి బానిసలుగా మారుతున్నారని రోడ్ల వెంబడి మద్యం దుకాణాలకు అనుమతులు ఇవ్వవద్దని వినియోగదారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు హుజూర్నగర్ డివిజన్ కార్యదర్శి పందిరి యల్లారెడ్డి గురువారం నేషనల్ హైవే అథారిటీ హైదరాబాద్ ఎక్సైజ్ సీఐ హుజూర్ నగర్ కు ఫిర్యాదు చేశారు



# పిఆర్ టియు తల్లాడ మండల శాఖ సభ్య సమావేశం

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండల పిఆర్టియు టిఎస్ కుటుంబ సభ్యులఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి భారీ ఎత్తున ఉపాధ్యాయులు హాజరు కావడం జరిగింది, ఈ సమావేశానికి 60 మంది వరకు ఉపాధ్యాయులుపాల్గొన్నారు. కార్యక్రమంలో పలు అంశాలపై తీర్మానం చేయడం జరిగింది. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చకొనసాగడంతో పాటు కొన్ని డిమాండ్స్ కూడా పెట్టడం జరిగింది,సిపిఎస్ రద్దు పై రాజీలేని పోరాటం చేయాలి, ఓ పి ఎస్ ను సాధించాలి, ఉపాధ్యాయులకు మేలు జరిగేలా మెరుగైన హెల్త్ కార్డ్స్ మంజూరు చేయించుట, పెండింగ్ బిల్లులు పెండింగ్ డిఏలు పిఆర్సి పై మరింత దృష్టి పెట్టాలి, పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయించి ప్రమోషన్స్ ఇప్పించాలి, ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధించి ఎంఈఓ డిప్యూటీ డిఇఓ జెఎల్ ప్రమోషన్స్ ఇప్పించుట ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు టైం స్కేల్ ఇప్పించాలి. హనీ షరతులతో కూడినటువంటి డిమాండ్స్ ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉంగరాల వెంకటేశ్వర్లు ,ప్రధాన కార్యదర్శి అద్దంకి గోపాలకృష్ణ, జిల్లా అధ్యక్షులు కట్ట శేఖర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారావు, జిల్లా మాజీ అధ్యక్షులు వైవి ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాయల నరసింహారావు ,మండల ఎంఈఓ ఎన్ దామోదర ప్రసాదు, పలువురు ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.




# స్పార్క్ ఫెస్ట్ లో మైనారిటీ గురుకుల విద్యార్థుల ప్రతిభ

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ ఉమ్మడి నల్లగొండ జిల్లా మైనార్టీ గురుకులాల స్పార్క్ ఫెస్ట్ లో హుజూర్ నగర్ మైనారిటీ బాలికల గురుకుల విద్యార్థులు ప్రతిభ చాటారని ప్రిన్సిపల్ రెహనా తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 13 మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులకు నవంబర్ ఆరవ తేదీన నిర్వహించిన ఈ స్పార్క్ ఫెస్ట్ లో,ఉర్దూలో వ్యాసరచనజూనియర్ విభాగంలో సయ్యద్ అంజుమ్,హ్యాండ్ బాల్ క్రీడలో నూక పంగు ఆకాంక్ష రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రెహనా మాట్లాడుతూ విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు నిర్వహించే,ఈ స్పార్క్ ఫెస్ట్ లో తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఉపాధ్యాయుల సమిష్టి కృషితో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.



వెంకటాపురం నవంబర్ 7 ప్రజా గొంతుక ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోనీ మొక్కజొన్న విత్తనోత్పత్తి చేయదలుచుకున్న రైతులు ఆర్గనైజర్/ కంపెనీలతో అగ్రిమెంట్ చేసుకున్న తర్వాతే రైతులు మొక్కజొన్న సాగు చేయాలని వెంకటాపురం మండలం వ్యవసాయ అధికారి నవీన్ శుక్రవారం ఒక ప్రకటనలో రైతులకు తెలియజేశారు.గత సంవత్సరం మొక్కజొన్న విత్తనోత్పత్తి లో తలెత్తిన సమస్యలు అనుభవాల దృష్ట్యా రైతులు మోసపోకుండా ముందస్తుగా అగ్రిమెంట్లు చేసుకున్న తర్వాతే మొక్కజొన్న పంట వేసుకోవాలని సూచించారు.రైతులు కంపెనీ లేదా ఆర్గనైజర్ నుండి అగ్రిమెంట్ తీసుకోవడం తమ బాధ్యతగా భావించాలని సూచించారు. రైతులు కంపెనీ లేదా ఆర్గనైజర్ నుండి విత్తనాలు ఎరువులు పురుగు మందులు తీసుకున్నప్పుడు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, అగ్రిమెంట్ మరియు బిల్లులు పంటకాలము పూర్తయిపోయే వరకు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని, పంట పెట్టుబడి కింద కంపెనీ లేదా ఆర్గనైజర్ ఇచ్చే డబ్బులు కేవలం బ్యాంక్ అకౌంట్ ద్వారానే జమ చేసుకోవాలని నగదు రూపంలో తీసుకోవద్దని రైతులకి తెలియజేశారు... పంట వేసుకున్న తర్వాత కంపెనీ తరఫున ఫీల్డ్ ఏజెంట్లు తప్పనిసరిగా పంటని తరచుగా పర్యవేక్షిస్తూ వ్యవసాయ పంటలో వచ్చే ఇబ్బందులని వ్యవసాయ శాఖ ద్వారా నివృత్తి చేసుకొని రైతులకు తగిన సలహాలు సూచనలు ఇచ్చి రైతులు అధిక దిగుబడులు పొందేలా చూడాలి అని అన్నారు.ఆర్గనైజర్లు సైతం రైతులకు అందించే ఎరువులు పురుగుమందులు అన్ని లైసెన్సుడు ఎరువులు పురుగు మందుల దుకాణం నుంచి అందజేయాలని ఆర్గనైజర్లకి వ్యవసాయ అధికారి సూచించారు. కంపెనీ గాని ఆర్గనైజర్లు గాని రైతులకి అగ్రిమెంట్ ఇవ్వకుండా మొక్కజొన్న సాగు చేయించి రైతులకి నష్టం కలిగిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు... ఈ విషయమై వ్యవసాయ శాఖ నుండి వచ్చే సలహాలు సూచనలని రైతులు ఎప్పటికప్పుడు తప్పక పాటించాలని సూచించారు.....



# గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా

కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో బిర్సా ముండా జయంతి ఉత్సవాలు..ప్రధానోపాధ్యాయులు బసప్ప.కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ఆదేశాల మేరకు,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి పిలుపు మేరకు కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసప్ప ఆధ్వర్యంలో బిర్సా ముండా (1875%-%1900) లేదా బిర్సా భగవాన్,భారతీయ ఆదివాసీ స్వాతంత్ర్య సమరయోధుడు,జానపద నాయకుడు బిర్సా ముండా జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా శుక్రవారం రోజు విద్యార్థులకు బిర్సా ముండాపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బసప్ప మాట్లాడుతూ ఈయన ముండా గిరిజన జాతికి చెందినవాడు.19వ శతాబ్దపు చివరి రోజుల్లో నేటి బీహార్,ఝార?ండ్ ఆటవిక ప్రాంతాల్లో బ్రిటిషు కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించాడని అన్నారు.22 ఏళ్ల వయసు ( 1897) లోనే బ్రిటీషర్లపై యుద్ధం ప్రకటించారు. తద్వారా భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయాడని కొనియాడారు.ఇతడి గౌరవార్థం భారత పార్లమెంటులోని సెంట్రల్ హాల్లో ఈయన చిత్రపటం ఉండడం గొప్ప విషయమని,ఈ విధంగా సత్కరింపబడిన ఏకైక గిరిజన జాతి నాయకుడు బిర్సా ముండా అని తెలిపారు. ఆయన జయంతి ఉత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.




# జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన ఆలూరు విద్యార్థి

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ భూపతిపూర్ ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన మండల స్థాయి స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీల్లో జెడ్పిహెచ్ఎస్ ఆలూరు విద్యార్థి బోయపోతు ఓంకార్ సత్తా చాటాడు. 100 మీటర్ల పరుగులో ప్రథమ స్థానం, రెండు వందల మీటర్ల పరుగు లో ద్వితీయ స్థానం మరియు షాట్ పుట్ త్రో లో ప్రథమ స్థానం సాధించాడు. విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు

# మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన




జగిత్యాల జిల్లా నవంబర్ 7 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం భారతీయ జనతా పార్టీ పెగడపల్లి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు పెగడపల్లి మండలంలోని పలు గ్రామాలలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఐకెపి ప్రాథమిక వ్యవసాయ పరస్పర సంఘం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించడం జరిగినది కానీ నేటి వరకు రాజారాం పల్లి కిసులాటపల్లి ఎల్లాపూర్ నామాపూర్ మేక వెంకయ్య పల్లి నందగిరి హైతిపల్లి బత్కపల్లి ఆరవెల్లి తూకం వేయడం లేదు రైతులు నెల రోజులుగా వరి ధాన్యం కేంద్రాలలో పోసి నిరీక్షిస్తున్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణమే కొనుగోలు ప్రారంభించాలని భారతీయ జనతా పార్టీ పెగడపల్లి మండల శాఖ తరపున డిమాండ్ చేయుచున్నాము ఈరోజు కొనుగోలు గూర్చి మండల తహసిల్దార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఎటువంటి షరతులు లేకుండా తరుగుదల లేకుండా రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తూకం వేయించగలరని తహసిల్దార్ కి విన్నవించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కోట మల్లేశం మంద భీమయ్య కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కాకర్ల సతీష్ బిజెపి నాయకులు తిరుమణి రమణారెడ్డి మాజీ మండలాధ్యక్షులు గంగుల కొమురెల్లి చింతకింది అనసూయ మార్కొండ రాజిరెడ్డి రంగు సాగర్ పెద్ది బీరయ్య మన్నె రమేష్ చింతకింది కిషోర్ క్యా స సందీప్ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# వందేమాతరం భరతమాత గౌరవానికి ప్రతీక

స్వాతంత్ర్య పోరాటానికి శక్తినిచ్చిన గీతం %-% వికసిత్ భారత్ దిశగా యువత పాదాలు ముందుకు సాగాలిబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డిషాద్‌నగర్, నవంబర్ 07(ప్రజా గొంతుక)వందేమాతరం గీతం వెలువడి నేటితో 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని కాకతీయ టెక్నో స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ“వందేమాతరం కేవలం గీతం కాదు, ఇది భారతమాత గౌరవానికి ప్రతీక. ఈ గీతం స్వాతంత్ర్య పోరాట సైనికుల హృదయాల్లో జ్వాల నింపిన శక్తి. బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన ఈ గీతం భగత్ సింగ్, సుభాష్ చంద్ర బోస్, వీర సావర్కర్ వంటి మహనీయులను ప్రేరేపించి బ్రిటిష్ పాలనను కదిలించింది” అన్నారు.కొంతమంది నేటికీ ఈ గీతాన్ని వ్యతిరేకించడం దురదృష్టకరం అని పేర్కొన్నారు.“వందేమాతరం ఏ మతానికి సంబంధించినది కాదు. ఇది మన దేశభక్తి యొక్క చిహ్నం. యువతరం ఈ గీతంలోని ఆత్మను అర్థం చేసుకుని వికసిత్ భారత్ సాధనలో ముందుకు సాగాలి” అని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మల్చలం మురళి, టౌన్ అధ్యక్షుడు హరిభూషణ్, మఠం ఋషికేశ్, మల్చలం రాము, గజ్జల ప్రవీణ్, రామకృష్ణ యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పల్చం సత్యం

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సోమాజీ గూడ ఎల్లారెడ్డి గూడ భూత్ నెంబర్ 282 ఇంచార్జ్ పొత్నక్ ప్రమోద్ కుమార్ ఓబిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి రవీందర్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి పల్చం సత్యం ఆవుల ఏసు,ఎస్ కే జానీ బాబు,ఆవుల రాజు తదితరులు పాల్గొని పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారీ మెజార్టీతో గెలుపొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయం కొరకు

# స్థల పరిశీలించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 07 నవంబర్ 2025.నర్సంపేట డివిజన్ సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నిర్మించుటకై , శుక్రవారం రోజున నర్సంపేట శాసనసభ్యులు గౌరవ శ్రీ దొంతి మాధవరెడ్డి స్థల పరిశీలన చేయడం జరిగింది.ఈ సందర్భంగా శాసనసభ్యులు శ్రీ మాధవరెడ్డి మాట్లాడుతూ దాదాపు 28 కోట్ల రూపాయల తో నర్సంపేట డివిజన్లో సమీకృత ప్రభుత్వ కార్యాలయలు సముదాయం ఆర్డీవో,ఎంఆర్ఓ,ఎంపీడీవో, ఏడిఏ,ఎంఈఓ,రిజిస్టార్ ఇతర ప్రభుత్వ కార్యాలయాలు అన్నింటిని ఒకే చోట నిర్మాణం చేసి ప్రజలకు అన్ని కార్యాలయాలు ఒకే చోట అందుబాటులో ఉండే విధంగా ప్రజలకు సౌకర్యం కల్పించనున్నామని అన్నారు



# డా.చుక్క సత్తయ్య గారి

## విగ్రహావిష్కరణ భూమి పూజ మహోత్సవం

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ జిల్లా కేంద్రంలోని కళ్లెం రోడ్డు కమాన్ పక్కన,ఒగ్గుకళా ప్రవీణులు,ఒగ్గుకళా సామ్రాట్,కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత డా.చుక్క సత్తయ్య గారి 8వ వర్ధంతి ని పురస్కరించుకొని విగ్రహావిష్కరణకు సంబంధించిన భూమి పూజ కార్యక్రమాన్ని జిల్లా కురుమ సంఘం నేతలు మరియు ఒగ్గుబీర్ల కళాకారులు అందరూ కలిసి విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కంచ రాములు కురుమ,రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు సేవెల్లి సంపత్ కురుమ,జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్ కురుమ,పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బాల్దే మల్లేశం,జూకంటి శ్రీశైలం,కోపా అధ్యక్షులు కడకంచి మధు,కోశాధికారి ఏండ్రు వైకుంఠం,కేమిడి ఉపేందర్, లింగాల ఘనపూర్ కురుమ సంఘం మండల అధ్యక్షులు బండ చంద్రమౌళి,జనగామ జిల్లా ఒగ్గు సంఘం అధ్యక్షులు బండి వీరస్వామి,ప్రధాన కార్యదర్శి జంగిడి సిద్దులు,గౌరవ సలహాదారులు చౌదరిపల్లి రోషయ్య,బండ్రు సత్తయ్య,కోశాధికారి బండి ప్రవీణ్,కడకంచి ఆంజనేయులు,బర్ల అనిల్ కుమార్,లింగాల ఘనపూర్ మండల అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్,మండల గౌరవ సలహాదారులు చౌదరిపల్లి ఎల్లయ్య,చౌదరిపల్లి అంజయ్య,కార్యవర్గ సభ్యులు బుగ్గ శ్రీనివాస్,బడికే శ్రీనివాస్, చౌదరిపల్లి మల్లయ్య,చౌదరిపల్లి ఉపేందర్,చౌదరిపల్లి ప్రవీణ్, చౌదరపల్లి ప్రశాంత్,బండ మల్లేష్,బర్ల భరత్,జనగామ మండల సలహదారులు జాయ సత్తయ్య,బండారి చంద్రయ్య మరియు అభిమానులు పాల్గొన్నారు.


# పత్తి తీత దశలో అకాల వర్షాలు కురవడం దురదృష్టకరం

మునుగోడు నియోజకవర్గం లో పత్తికి అత్యధికంగా నష్టం జరిగిందిచౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) అకాల వర్షాల వల్ల పత్తి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలంటూ,పత్తి రైతులను ఆదుకోవాలంటూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి ఫోన్ చేసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల మునుగోడు నియోజకవర్గంలో



అత్యధికంగా పత్తి డ్యామేజ్ అయిందని పత్తి తీత దశలో ఆకార వర్షాలు కురవడం రైతులకు తీవ్ర నష్టాన్ని చేకూర్చిందని ఈ దురదృష్టకరమన్నారు. శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి వర్షానికి తడవగా మిగిలిన పత్తి కొనుగోళ్లను వేగవంతం చేయాలని,నియోజకవర్గ వ్యాప్తంగా సిసిఎల్ కొనుగోలు కేంద్రాలను కూడా పెంచేలా చర్యలు తీసుకోవాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారిని ఫోన్ లో కోరారు.తేమశాతం సాకుతో సీసీఐ అధికారులు కొంత ఇబ్బందులకు గురి చేస్తున్న విషయాన్ని ఆమె దృష్టికి తీసుకెళ్లారు.సిసిఐ రిజెక్ట్ చేసిన పత్తిని దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి అదే పతిని సిసిఐకి అమ్ముతూ క్యాష్ చేసుకుంటున్నారని రైతులు తీసుకెళ్తే కొనని పత్తిని దళారులు తీసుకెళ్తే సీసీఐ అధికారులు కొనుగోలు చేస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందని ఈ విషయంలో దళారులను నియంత్రించడంతోపాటు సీసీఐ అధికారులు నేరుగా రైతుల పత్తిని కొనుగోలు చేసుకునే విధంగా చూడాలన్నారు.మునుగోడు నియోజకవర్గంలో అత్యధికంగా పత్తిని పండిస్తున్నారని ఈ అకాల వర్షాల వల్ల 50 శాతానికి పైగా పత్తి దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాల వల్ల పత్తి పంట దిగుబడి తగ్గిందని సాకు చూపిస్తూ సీసీఐ12 క్వింటాల్ల నుండి 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తున్నారంటూ స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ఈ విషయంపై కూడా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో మాట్లాడి వీలైనంత తొందరగా సిసిఐ అధికారులతో మాట్లాడి రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. లైసెన్సు లేకుండా దళారులు రైతుల వద్ద పత్తి కొనుగోలు చేస్తున్నారంటూ మునుగోడు మండలంలో దళారులు ఎంతమంది పత్తి కొనుగోలు చేస్తున్నారో వారి జాబితాను సిద్ధం చేయాలనీ పోలీసులను ఆదేశించారు.





# వందేమాతరం గీతానికి 150 వసంతాలు..

స్వాతంత్ర పోరాట ఉద్యమ స్ఫూర్తికి ఊతమిచ్చిన వందేమాతర గేయంపాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్.కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర పోరాట ఉద్యమ స్ఫూర్తికి ఊతమిచ్చిన వందేమాతర గీతాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థుల చేత పాడించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంకిం చంద్ర ఛటర్జీ రచించి ఈ గీతం నేటికీ 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో గ్రామ ప్రముఖులతో కలిసి వందేమాతరం గేయం ఆలపించారు.భారత స్వతంత్ర పోరాటంలో భారతీయులను ఏకతాటిపైకి తెచ్చిన ఈ గేయం గొప్పతనాన్ని వివరించారు.వందేమాతర గీతం 150 ఏళ్లుగా భారతీయుల హృదయాలు సజీవంగా ఆలపిస్తూనే ఉండడం గర్వకారణం అన్నారు.తర్వాత కొండ అంజన్న పాఠశాల విద్యార్థి,విద్యార్థినులకు పెన్సిల్లు,రిబ్బన్లు అందజేయడం జరిగింది.వారికి పాఠశాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రమాదేవి,మాజీ ఉప సర్పంచ్ పర్వతపురం వెంకటయ్య,కొండ అంజన్న,బీజేపీ మండల ఉపాధ్యక్షులు,కొండ కృష్ణన్న,బీజేపీ బూత్ కమిటీ మెంబర్, రమేష్,దస్తయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

# వందేమాతరం గేయానికి 150 ఏళ్లు - త్రివేణిలో ప్రత్యేక కార్యక్రమాలు

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం త్రివేణిలో విద్యార్థుల చేత గ్రౌండ్లో వందేమాతరం గీతాలపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా త్రివేణి విద్యార్థులకు వందేమాతరముకు సంబంధించి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాటలు పాడారు. విద్యార్థులు మ్యూజికల్ ఇన్స్ట్రుమెంట్స్ తో వందేమాతరం ఆలపించి, నృత్యాలు చేసి అలరించారు. విద్యార్థులతో 150 నెంబర్ ఫార్మేషన్ మరియు %చీజజ% విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ప్రతి క్లాసులో విద్యార్థులు వందేమాతరం ఆలపిస్తూ దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా పాఠశాలలో డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు మాట్లాడుతూ వందేమాతర గీతం భారత ఆత్మను ప్రతిబింబించిన నినాదం. 'అమ్మ' అన్న పిలుపులోని ఆప్యాయత, ప్రేమ, భక్తి కలగలసిన ఈ సంక్షిప్త కావ్యం కేవలం ఒక పాట కాదు. అది ఒక జాతిని మేల్కొలిపిన శక్తి. ఆధ్యాత్మికవేత్తలు దీన్ని 'సాక్షాత్తు ఋషి వాక్కు'గా విశ్లేషిస్తే, ఉద్యమకారులు దీన్ని "పోరాట స్ఫూర్తికేంద్రం" గా పరిగణించారు.దేశమాతకు



అంకితమైన ఆ సమర నినాదానికి నేటికి 150 ఏళ్లు పూర్తయ్యాయి అని తెలియజేశారు. తీసుకుని రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతర గీతం ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చింది. సామాన్యులనూ సమరయోధులుగా మార్చింది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు గారు సి ఆర్ ఓ మురళీకృష్ణ గారు వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న గారు మరియు క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:07సిబ్బంది పని తీరు, స్టేషన్ పరిసరాలు, రికార్డులు, కేసుల దర్యాప్తు పర్యవేక్షణ...అధికారులు కేసుల విచారణలో అలసత్వం వహించవద్దని హెచ్చరిక.గ్రామ పోలీస్‌లు ప్రతీ రోజు గ్రామాల్లో పర్యటించి ప్రజలతో మమేకం కావాలని సూచన.ప్రజా ఫిర్యాదులపై తక్షణ స్పందనతో సేవలు అందించాలని ఆదేశం.బ్లూ కోల్ట్, పెట్రో కార్లు 100 డయల్ కాల్స్‌కి వెంటనే స్పందించాలని ఆదేశం.రౌడీ షీటర్లపై క్రమం తప్పని తనిఖీలు చేయాలని ఆదేశం.సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచన.సైబర్ క్రైమ్, డయల్ 100 వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచన.అక్రమ ఇసుక రవాణా, గంజాయి, జూదం, పిడియస్ రైస్ అక్రమ రవాణాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశం.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక నిఘా ౧ డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, మైనర్ల వాహన నడపడం వంటి వాటిపై స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశం.శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచనజిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక, సీఐ నవీన్ కుమార్, ఎస్ఐ రమేష్ మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నల్గొండ మున్సిపాలిటీ ఉక్కు పాదం....

ఆకస్మిక తనిఖీల్లో అనేక దుకాణాల నుండి నిషేధిత ప్లాస్టిక్ స్వాధీనం...నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:07విక్రయ దుకాణాలకు రూ. 12,000 జరిమానా విధింపు...మళ్లీ ఉల్లంఘిస్తే మరింత భారీ జరిమానాలు, లైసెన్స్ రద్దు కూడా చర్యల్లో భాగమని హెచ్చరిక.ప్లాస్టిక్‌కు గుడ్‌బై చెప్పి, పర్యావరణ రహిత నల్గొండ నిర్మాణంలో భాగ్య స్వాముల అవ్వాలని పిలుపు.నల్లగొండ మున్సిపల్ కమిషనర్%-%సయ్యద్ ముసబ్ అహ్మద్.ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్‌వైజర్ గడ్డం శ్రీనివాస్, ట్రేడ్ లైసెన్స్ టీములు, జవాన్లు పాల్గొన్నారు.



# కొయ్యలగూడెం అయ్యప్ప స్వామి

## సేవ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదాన వితరణ

రవ్వ సంతోష్ కుమార్ అయ్యప్ప స్వామి సేవా ట్రస్ట్ అధ్యక్షులుచౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) అయ్యప్ప స్వామి సేవా ట్రస్ట్ కొయ్యలగూడెం ఆధ్వర్యం లో గత 9 సంవత్సరాల నుండి మాల ధరించే భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతుంది. అందులో భాగంగా 12/11/2025 నుండి నిత్య అన్నదాన కార్యక్రమం శ్రీ వరసిద్ధి వినాయక (వాయు మండలగణపతి)దేవాలయం,కొయ్యలగూడెం నందు నిర్వహించబడును.ఈ యొక్క కార్యక్రమ నిర్వహణ కు నూతన కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులు రవ్వ సంతోష్ కుమార్ కార్యనిర్వహ అధ్యక్షులు రచ్చ ఉపేందర్ ఉపాధ్యాక్షులు వనం రాఘవేంద్ర,సామిడి శ్రీనివాస్ రెడ్డి,పన్నాల శ్రీకాంత్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వర్కాల శ్రావణ్ కుమార్ సహాయ కార్యదర్శి కలకొండా శ్రీనివాస్అన్నదానం కార్యదర్శి ఏలే మురళి కోశాధికారి నల్లెంకీ శేకర్ గౌడ్,కార్యవర్గ సభ్యులుఇప్ప లక్మణ్,భోగ సుధాకర్ ఎర్రగుంట శ్రీకాంత్,గట్టు హరి సుందర్,ఆకిటి నవీన్ రెడ్డి,రాపోలు సోమ శేకర్,వంగరి రవీందర్ తదితరులు పాల్గొనారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం08నవంబర్2025

# మహోజ్వాల మంత్రం వందేమాతరం గేయం




జగిత్యాల జిల్లా నవంబర్ 7 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిరుమలాపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ ఆవరణలో 150 వసంతాలు పూర్తి చేసుకున్న గొప్ప విశిష్టత కలిగిన వందేమాతర గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి విక్రమ్ మాట్లాడుతూ వందేమాతర గీతం యొక్క గొప్పతనాన్ని, విశిష్టతను వివరించారు.ఈ కార్యక్రమాన్ని చేపట్టిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వారు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్ హరిత లాల్ బి లలిత మరియు ఎం ఎల్ హెచ్పి పి మౌనిక ఏఎన్ఎం లక్ష్మి ఆశలు మంగ వసంత అంగన్వాడి ఆయా రమ మరియు తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# వందేమాతరం గేయాన్ని ఆలపించిన విద్యార్థులు



జగిత్యాల జిల్లా నవంబర్ 7 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వకోడూరు గ్రామంలో అంగన్వాడి సెంటర్లో వందేమాతరం పాడుతూ బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం జాతీయ గేయాన్ని నేటితో 150 సంవత్సరాలు పూర్తి కావడం జరిగింది ఈవందేమాతరం గేయం భారతీయులలో స్వాతంత్ర్య ఉద్యమం కై ఐక్యతకు మార్గం అయింది.ఈ కార్యక్రమంలో. భాగంగా ఒక అబ్బాయి పుట్టినరోజు కావడంతో ఘనంగా వేడుకలు చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి ఆయమ్మ లక్ష్మి తల్లులు పిల్లలు మరియు తదితరులు పాల్గొన్నారు



# వివాహ వేడుకకు హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు

ప్రజాగొంతుక(హైదరాబాద్, నవంబర్ 7) భాగ్యనగరం లోని సుచిత్ర ఎల్.వి కన్వెన్షన్ లో శుక్రవారం జరిగిన కుర్తివాడ గ్రామానికి చెందిన రిపోర్టర్ మన్నే రవీందర్,లావణ్య కూతురు వివాహనికి టివైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డా. తనుగుల జితేందర్ రావు హాజరై నూతన వధూవరులను శ్రీ వర్ష,శ్రీనివాస్ రావునుఆశీర్వదించారు.ఈసందర్భంగా మెదక్జిల్లా,పాపన్నపేటమండలరిపోర్టర్లు..కిరణ్,మధుసూదన్,స్వామి,కృష్ణ,భాస్కర్ చారీ,లక్ష్మణ్,దయానంద్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు: ఒకరికి జైలు శిక్ష.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్:07::మద్దూరు,న్యూస్::డ్రంక్ అండ్ డ్రైవ్లో ఒకరికి జైలు శిక్ష విధించడం జరిగిందని మద్దూరు ఎ.ఎస్.ఐ సదాశివరావు తెలిపారు. బసిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన తీగల సిద్ధులు శుక్రవారం మద్యం సేవించి వాహనం నడపడంతో అతడిపై కేసు నమోదు చేసి మెజిస్ట్రేట్ చేర్యాల ముందు హాజరుపరచామన్నారు. విచారించిన మెజిస్ట్రేట్ మూడు రోజులు జైలు శిక్ష విధించినట్లు ఏ.ఎస్.ఐ వెల్లడించారు. ఇందుమూలంగా మద్యం సేవించి వాహనాలను నడపడం చట్టరీత్యా నేరమని ఒకవేళ మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోబడునని ఏ.ఎస్.ఐ సదాశివరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.



# జాతీయ గేయం వందేమాతరానికి 150 ఏళ్ళు



జగిత్యాల జిల్లా నవంబర్ 7 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రం లో నిర్వహించిన జాతీయ గీతం ఆలాపన,150 మీటర్ల జాతీయ పథకంని విద్యార్థుల తో ర్యాలీని చేశారు.ఒకేసారి సామూహిక జాతీయ గీతం గేయం ఆలాపించారు.ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు అరుణ్ మాట్లాడుతూ దేశప్రజల హృదయాల్లో జాతీయవాదం యొక్క శాశ్వత జ్వాలను రగిలిస్తూనే ఉందని నేటికీ యువతలో ఐక్యత, దేశభక్తి,నూతన శక్తికి మూలంగా ఉందని అన్నారుఈ కార్యక్రమం లోలీడ్ ఇండియా ఆర్గనైజర్ తాడూరి శ్రీనువాసు,వి హెచ్ పి పట్టణ అధ్యక్షులు అంకం సతీష్, ఉపాధ్యాయులు రామకృష్ణ రావు, మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవి' కట్ట మహేష్,చెవులమాద్ది శ్రీనివాస్, పోనగటిరాజా రత్న,చౌటపెల్లి తిరుపతి'నల్ల సతీష్ రెడ్డి, భోజనపు శ్రీనివాస్,తూర్పటి అంజి, సిరికొండ తిరుపతి,బోనగిరి మల్లారెడ్డి,గంగాధర మధుసూదన్,అంకం లింబాద్రి'పాత సంతోష్ అందె అజయ్, గోపు రాకేష్, ప్రజా ప్రతినిధులు,పోలీస్ అధికారులు, వివిధ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ డి ఎం ఎం హెచ్ గా డాక్టర్ వేణుగోపాల్ నాయక్ నియామకం



ప్రజా గొంతుకన్యూస్ హుజూర్ నగర్ హుజూర్ నగర్ మండలంలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ ను ఇన్చార్జి డిప్యూటీ డి ఎం ఎం హెచ్ ఓ గా నియమిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి పి చంద్రశేఖర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.గతంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ గా పనిచేసిన డాక్టర్ జయ మనోరి పదోన్నతి పొందడంతో డాక్టర్ వేణుగోపాల్ నాయక్ కి ఇన్చార్జి డిప్యూటీ డిఎంహెచ్వో గా నియమించినట్లు ఉత్తర్వులలో తెలిపారు.డాక్టర్ వేణుగోపాల్ నాయక్ డిప్యూటీ డిఎంహెచ్వో గా నియామకం పట్ల వైద్యులు మరియు పారామెడికల్ సిబ్బంది పుర ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

# అనుమతులు లేని ఇసుక టిప్పర్ పట్టివేత...




ప్రజాగొంతుక (పాపన్నపేట నవంబర్ 7 )ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ ను పట్టుకొని ఠాణాకు తరలించినట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.వివరాలు...మెదక్ వైపు నుంచి పాపన్నపేట వైపు ఎలాంటి అనుమతులు లేకుండా టిప్పర్ ఇసుక రవాణా చేస్తుందని నమ్మదగిన సమాచారం రావడంతో గురువారం రాత్రి సిబ్బందితో కలిసి వెళ్లి కుర్తివాడ గ్రామ శివారులో టిప్పర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు



# మాజీ సర్పంచ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (ప్రజా గొంతుక): గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం పరిధిలోని మల్లెం దొడ్డి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి మోకాళ్ళ సర్జరీ ఆపరేషన్ చేయించుకొని ఇటీవలే డిశ్చార్జ్ అయిన ఇంటికి వచ్చిన విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి వెంకటేశ్వర్ రెడ్డి ని పరామర్శించి ఆరోగ్య యోగ క్షేమం గురించి అడిగి తెలుసుకొని జరిగినది.అదేవిధంగా గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి ని అనారోగ్యంతో బాధపడుతున్న పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు ఎమ్మెల్యే గారి వెంటనే మాజీ ఎంపీపీ విజయ్ మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక .. గీతాలాపన



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధినవంబర్ 7)బీజేవైఎం మెదక్ జిల్లా అధ్యక్షుడు సతీష్ పటేల్ ఆధ్వర్యంలో వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు మెదక్ జిల్లా కేంద్రంలోవందేమాతర గేయం సామూహికంగా విద్యార్థిని విద్యార్థులతో ఆలాపించడం జరిగింది. వందేమాతర గేయం రచించిన బంకించంద్ర చటర్జీని,స్వతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు. వందేమాతర గేయం ప్రతి ఒక్కరికి రావాలని భరత దేశ యువతకి వందేమాతర గేయంలోని అర్థం తెలియాలని వివరించారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సుభాష్ గౌడ్,జిల్లా కార్యదర్శి కల్కి నాగరాజు,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్,జిల్లా నాయకులు లోకేష్,శివ,శ్రీనివాస్,సుంకోజు రాజు,మధు,యువ మోర్చా పట్టణ అధ్యక్షులు బబ్లు,బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు,ఆకుల రాము, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.